ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375

INFORMATION & PUBLICITY GOVT. OF ANDHRA PRADESH
★★★ NEWS PAPER RECORDS
FILE COPY

Telephone : 1343

చందాదారేట్లు

	పోస్టులేకుండా	పోస్టుతో
	రు. నై.	రు. నై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

సర్క్యులేషన్ మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334 విజయవాడ 2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

120296

ప్రాసెస్ బ్లాకులు
అడ్టోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334. విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 254 || విజయవాడ, మార్చి 28, 1963 గురువారం || 6 పేజీలు :: 7 నయాపైసలు

భద్రతాసంఘానికి ఇండియా లేఖపట్ల పాకిస్తాన్ ఆక్రోశం

తమకు వ్యతిరేకంగా జరుపుతున్న ప్రచారంలో ఇది భాగమేనని భుట్టో ప్రకటన

రావల్పిండి చర్చల పిమ్మట జరిగిన సంయుక్త ప్రకటనకుకూడా ఇది విరుద్ధమట

కరాచీ, మార్చి 27—

చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం విషయంలో భద్రతా సంఘానికి ఇండియా నిరసన ప్రకటించడం పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నిర్ణీతమైన పద్ధతి ప్రకారం నిరంతరం కొనసాగిస్తున్న ప్రచారంలో భాగమేనని పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో నిన్న వ్యాఖ్యానించారు.

నిన్న ఇక్కడ జారీచేసిన 14 పేజీలుగల ప్రత్యేకమైన ప్రకటనలో శ్రీ భుట్టో ఇంకా ఇలా అన్నారు:

"ఈ నిరసన లేఖలో ఇండియా ప్రభుత్వం నిశితమైన, పరుషమైన పదజాలాన్ని ఉపయోగించింది, ఇది కిందటి డిసెంబర్ 29 వతేదీన రావల్పిండిలో కాశ్మీర్ చర్చల ప్రథమ పట్టం పూర్తిఅయిన తర్వాత నేను, సర్దార్ స్వర్ణసింగ్ చేసిన సంయుక్త విజ్ఞప్తి లక్ష్యానికి విరుద్ధం.

"భద్రతా సంఘానికి ఇండియా నిరసన లేఖ వ్రాయడం, సరిహద్దు ఒప్పందానికి వ్యతిరేకంగా ఇండియా ప్రభుత్వం ప్రకటనలను ప్రధాన పాత్రాన్ని విశేషంగా ప్రచురించడం కాశ్మీర్‌పై చర్చలకు అనుకూలంగా వున్న వాతావరణాన్ని కలుషితంచేసే ప్రయత్నమని చెప్పడంలో సందేహం లేదు కాశ్మీర్ చర్చల పర్యవసానం ఎలా వుండగలదో ఈ ప్రచారోద్యమం వల్ల నాకు అర్థమౌతున్నది."

ఇండియా నిరసన లేఖ దృష్ట్యా కొన్ని అంశాలను వివరిస్తూ శ్రీ భుట్టో ఇలా అన్నారు

"(1) పాకిస్తాన్‌ను దురాక్రమణదారుగా ఆరోపించే ఇండియా వాదాన్ని పరిశీలించడానికి జరిగిన ప్రయత్నాలన్నిటిని భద్రతా సంఘం తిరస్కరించింది.

(2) జమ్మూ-కాశ్మీర్ ఇండియన్ యూనియన్‌లో అంతర్భాగం కాదు. అది రాష్ట్ర ప్రజలకు చెందినది. ఆ భూభాగంపై తనకు సర్వవర్తిత్వ ప్రతిపత్తికలదని ఒక పార్టీ చెప్పడం ఘోరం.

(మిగతా 2 వ పేజీలో)



కాంతిస్వరూప్ భట్నాగర్ బహుమతిని మొన్న 23 వ తేదీన ప్రొఫెసర్ సి. రాధాకృష్ణరావుకు అందజేస్తున్న ప్రధాని నెహ్రూ

యు. పి. లో యునైటెడ్ సోషలిస్టు పార్టీ

స్పీకర్ చేగుర్తింపు ఉపసంహరణ

లక్నో, మార్చి 27—ఉత్తర ప్రదేశ్ విధాన సభలో యునైటెడ్ సోషలిస్టు పార్టీకి గల గుర్తింపును స్పీకర్ నిన్న రద్దుచేశారు. ప్రజా సోషలిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీలు విడిపోయినట్టు యునైటెడ్ సోషలిస్టు పార్టీ నాయకులవద్దనుంచి తన కొక లేఖ వచ్చినదని ఈ సందర్భంలో స్పీకర్ తెలుపుతూ ఈ కారణంగా గుర్తింపును రద్దుచేస్తున్నా నన్నారు.

పి. ఎస్. పి. సభ్యుల వాకౌట్

లక్నో, మార్చి 27 — గోరఖ్ పూర్ కాలేజి వ్యవహారాలపై డిప్యూటీ హోం మంత్రి చేసిన ప్రకటనకు అనుబంధ ప్రశ్నలను అనుమతించడం గురించి తన నిర్ణయాన్ని పునరాలోచించడానికి స్పీకర్ విరాకరించిన కారణంగా ఉత్తర ప్రదేశ్ విధాన సభలో యునైటెడ్ సోషలిస్టు పార్టీలోని పాతా సోషలిస్టు సభ్యులంతా నిన్న సభనుంచి వాకౌట్ చేశారు.

ఇకి ఈ బడ్జెట్టు సమావేశంపూర్తి అయ్యేవరకు తిరిగి సభలోకి రాకూడదని వారు నిర్ణయించుకున్నారు.

ఇదే సమస్యపై ఈ నెల 22 వ తేదీన యునైటెడ్ సోషలిస్టు పార్టీకి చెందిన 24 మంది సభ్యులను స్పీకర్ సస్పెండు చేశారు. వారిలో ఇద్దరు పి ఎస్. పి. సభ్యులు. 23 మంది సోషలిస్టు సభ్యులు వున్నారు.

దేశ రక్షణ కోసం ధనాన్ని అప్పుగా ఇవ్వండి
డిఫెన్స్ డిపాజిటు సర్టిఫికెట్లలో మదుపు పెట్టండి

మద్రాసు రాష్ట్రంలో ఉపఎన్నికలు

రాజకీయపక్షాలకు శ్రీ కామరాజ్ సూచన

మద్రాసు, మార్చి 27—ఈ అత్యవసర పరిస్థితిలో జరుగనున్న ఉప ఎన్నికల సందర్భంలో ఆయా స్థానాలలో అంతకముందు ఏ పార్టీ సభ్యులు వున్నారో ఆ పార్టీలకే పోటీ లేకుండా విడిచి పెట్టాలని వారు మద్రాసు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలకు చేసిన సూచన యింకా వున్నదని, దాని విషయం ఉపసంహరించుకొన లేదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నేడు అసెంబ్లీలో చెప్పారు.

దానిపై డి. ఎం. కె. సభ్యుడు శ్రీ కరుణానిధి మాట్లాడుతూ లోగడ ఇండిపెండెంటు సభ్యుడుగా చెందిన స్థానాన్ని ఎలా భర్తీ చేస్తారు అని ప్రశ్నించారు.

ఆ స్థానాన్ని ఒక ఇండిపెండెంటుకు విడిచి పెట్టవచ్చునని శ్రీ కామరాజ్ అన్నారు.

ఈ సూచనను ఎలెక్షన్ కమిషన్ కు తెలియజేశారా అన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ దీనితో ఎలెక్షన్ కమిషన్‌కు ఎట్టి సంబంధం లేదన్నారు

కొలంబో సూచనల పట్ల చైనా ప్రభుత్వం వైఖరి

అలీన రాజ్యాల నుంచి సమాచారంకోసం నిరీక్షిస్తున్నట్టు ఢిల్లీలో అధికార ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27—

చైనా-భారత సరిహద్దు వివాదంపై కొలంబో సభ ప్రతిపాదనలను చైనా ప్రభుత్వం ఆమోదించిందో, తిరస్కరించిందో తెలుసుకొనడానికి కొలంబో రాజ్యాలనుంచి వర్తమానంకోసం ఇండియా ప్రభుత్వం ఇంకా నిరీక్షిస్తున్నదని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు నేడు చెప్పారు.

కొలంబో ప్రతిపాదనలపై చైనా ప్రధాని చౌ-ఎన్-లైకి సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో పంపిన లేఖ దృష్ట్యా కొలంబో రాజ్యాలనుంచి ఇండియా ప్రభుత్వానికి ఏదైనా సమాచారం అందినదా అన్న ప్రశ్నకు ఆ ప్రతినిధి సమాధానమిస్తూ పైవిధంగా అన్నారు.

కొలంబో ప్రతిపాదనలకు ఢిల్లీ, పెకింగ్ లలో తాను ఇచ్చిన వివరణలలో యెట్టి తారతమ్యం లేదని తాను చౌ ఎన్-లైకి వ్రాసినట్టు శ్రీమతి సిరిమావో ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వానికి తెలియజేసినట్టు కయిరో వార్తలు వెల్లడించినవి.

చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్-యీ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొలంబో ప్రతిపాదనలపై పెకింగ్, న్యూఢిల్లీలకు అందజేసిన వివరణలలో చాలా వ్యత్యాసం వున్నట్టు పేర్కొన్నారు.

పెకింగ్ ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 27— ఇండియాలోని పెక్కు చైనీయులను శత్రువులుగా పరిగణించి నిర్బంధించడం ద్వారా చైనా ప్రభుత్వాన్ని "మోసంతో లొంగదీయాలని" భారత ప్రభుత్వం యత్నిస్తున్నట్టు పెకింగ్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, నిందా ప్రచారం కోసమే ఉద్దేశించబడినదని విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి వివరించారు.

ఇండియాలో సుమారు రెండు వేల మంది చైనీయులు నిర్బంధంలో వున్నారని, వారిలో ఈ దేశం ఎడిచి వెళ్ళిపోవాలని అభిలషించేవారు అలా వెళ్ళిపోవచ్చునని ఇండియా ప్రభుత్వం ఇటీవలే స్పష్టం చేసినదని ఆ ప్రతినిధి తెలిపారు.

కాగా చైనావారి చేతిలో సుమారు మూడు వేల మంది భారతీయ బైదీలు వుండగా వారి విషయాన్ని పెకింగ్ ప్రస్తావించడం లేదని ఆ ప్రతినిధి తెలిపారు.

చైనీయులు నిర్బంధించబడిన శిబిరాన్ని పరిశీలించడానికి అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధికి ఇండియా అనుమతించగా పెకింగ్‌లో చైనీయులు అలాంటి అవకాశం కల్పించలేదని, దానిని బట్టి అంతర్జాతీయ సంస్థకు ఎవరు ఉల్లంఘిస్తున్నది స్పష్టమవుతున్నదని ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

అట్కిన్‌సన్ హత్య కేసు

ఢిల్లీ పోలీసులచే మరొకని అరెస్టు

న్యూఢిల్లీ, మార్చి 27 — 'డెయిలీ మెయిల్' పత్రిక న్యూఢిల్లీ విలేకరి శ్రీ అట్కిన్‌సన్ హత్య చేయబడిన కేసు విషయంలో ఢిల్లీ పోలీసులు 20 సంవత్సరాల యువకుని నిన్న ఇక్కడ అరెస్టు చేశారు.

ఈ హత్యతో సంబంధం కలదని అరోపింపబడివున్న మరి ఇద్దరి కొరకు పోలీసులు అన్వేషిస్తున్నారు.

శ్రీ అట్కిన్‌సన్ ఈ నెల 18 వ తేదీన హత్య చేయబడిన విషయం పాఠకులకు విదితమే.

ఈ కేసు విషయమై ఢిల్లీ పోలీసు క్రైం బ్రాంచివారు గత ఏడు రోజులలో సుమారు 150 మందిని ప్రశ్నించడం జరిగింది.

ఈ కేసుపై దర్యాప్తు జరుపుకున్న సందర్భంలో కొంతమంది పోలీసులను ఉత్తర ప్రదేశ్‌కు పంపారు.

"ప్రమాదస్థితి తొలగేవరకు కమ్యూనిస్టుల విడుదల జరగదు"

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి విశదీకరణ

బడ్జెట్టు పద్దులన్నింటికి అసెంబ్లీ ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

దేశంలో ప్రమాద పరిస్థితులు తొలగిపోయినవన్న నమ్మకం కలిగే వరకు రాష్ట్రంలో నిర్బంధించిన కమ్యూనిస్టులను విడుదల చేసే ప్రశ్న లేదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు అసెంబ్లీలో తెలిపారు.

అసెంబ్లీ నేడు అన్ని పద్దులను ఆమోదించింది. అన్నిటి పైన చర్చ జరగడానికి అవకాశం లేకపోయినా అవి ఆమోదింపబడినవి.

మాత్రుల జీతాల పద్దు పై ఈ రోజు చర్చ జరిగింది.

చర్చకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సమాధానమిస్తూ కమ్యూనిస్టు డిటెన్యూలకు కొందరు సభ్యులు కోరినట్టు జైళ్ళలో ఆదనపు సౌకర్యాలు కలిగిస్తున్నామని, వంకాలు ఏర్పాటు చేయవలసిందిగా ఉత్తర్వు లిచ్చామని అన్నారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెలక్టు చేసిన అభ్యర్థులు వున్నప్పుడు ఏళాఖలోను ఇతరులను తాత్కాలికంగా నియమించడం జరగబోదని ఆయన అన్నారు.

అలా జరిగినట్టు తన దృష్టికి తెస్తే చర్య తీసుకొన గలనని చెప్పారు.

ప్రతి శాఖలోను అన్ని పార్టీలకు సంబంధించిన వారితో సలహా సంఘాలు ఏర్పాటు చేయాలన్న శ్రీ లచ్చిన్న సూచనను ముఖ్యమంత్రి శ్రోసిపుచ్చుతూ దీనివల్ల ప్రభుత్వాన్ని ప్రతిపక్షం చేతిలో పెట్టినట్టు కాగలదన్నారు.

కానన సభ్యుల జీతాలను పెంచాలన్న సభ్యుల సూచనలను గురించి ఆయన ప్రస్తావిస్తూ ఈ జీతాలను రెండు వందల రూపాయలకు పెంచాలని లోగడనే అనుకున్నామని, గత డిశంబరునెలలో బిల్లు పెట్టాలని కూడా భావించామని కాని ఈ లోగా అత్యయికస్థితి ఏర్పడినదని అన్నారు.

అంతా జీతాలు తగ్గించుకుంటున్న సమయంలో కానన సభ్యుల జీతాలు హెచ్చించడం సబబుకాదన్న దృష్ట్యాతో ఆ బిల్లును ప్రవేశ పెట్టలేదని, ఇప్పుడు సభ్యులుకోరితే జరైన సమావేశంలో దానిని ప్రవేశపెట్ట గలమని ఆయన అన్నారు

ఈ సమావేశంలో తర్పులు ఉన్న తస్థాయిలో జరిగినందుకు ఆయన అందరిని అభినందించారు.

అయితే నదీజలాల పంపిణీ విషయంలో తాను కేంద్రంతో లాలూచీ పడినట్టు ఒక సభ్యుడు చేసిన ఆరోపణను ఆయన ఖండిస్తూ ఇది వరాయి ప్రభుత్వం కాదని, మన ప్రభుత్వంతో మనం లాలూచీ పడడమేమిటని అడిగారు.

కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుందరయ్య సభలో లేని లోటు ఈ సమావేశంలో కలిగించినదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

అవినీతి, లంచగొండితనం మొదలైన వాటిని గురించి ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ ఏ అధికారి అయినా లంచం తీసుకుంటూ పట్టుపడితే వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగం తర్వాత సభవారు పద్దులను ఆమోదించారు.

దుర్గాపూర్ ఉక్కు పట్టణంలో 24 ఉక్కు మంచాలతో ఏర్పాటు చేసిన ఆరోగ్య కేంద్రానికి కేంద్ర ప్రభుత్వం ఉక్కు-భారీ పరిశ్రమల ఉప మంత్రి శ్రీ పి సి సేన్ మార్చి 24 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

విశాఖపట్నంలో "ఫ్లోటింగ్ డాక్"

'డ్రయిడాక్" నిర్మాణం ఆలోచనను మార్చుకొన్నట్టు అసెంబ్లీలో ధ్రువీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

హిందూస్థాన్ నౌకా నిర్మాణ సంస్థవారు విశాఖపట్నంలో "డ్రయి డాక్"కు బదులుగా "ఫ్లోటింగ్ డాక్"ను నిర్మించడానికిసంకల్పించిన విషయాన్ని భవనాలు, కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్ నేడు అసెంబ్లీలో ధ్రువపరచారు

శ్రీ భట్టం శ్రీరామమూర్తి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన 'కాల్ అటెన్షన్' తీర్మానానికి మంత్రి సమాధానమిస్తూ, 1955 లోనే డ్రయిడాక్ నిర్మాణాన్ని మంజూరు చేశారని, కాని, విదేశ మారక ద్రవ్యం లభించనందువల్ల నిర్మాణాన్ని ప్రారంభించలేదని తెలిపారు.

ఫ్లాటింగ్‌డాక్‌కు కావలసిన పరికరాల కోసం ఇటీవల హిందూస్థాన్ నౌకా నిర్మాణ సంస్థవారు ఒక యుగోస్లావియా కంపెనీకి ఆర్డర్ యిచ్చారని ఈ పథకానికి విదేశ మారక ద్రవ్యం అవసరం లేదని ఆయన చెప్పారు

డ్రాయిడాక్ బదులుగా ఫ్లోటింగ్ డాక్ నిర్మాణానికి నిర్ణయాన్ని మార్చుకొనడం గురించి తెలియజేస్తూ ఈ విషయాన్ని గురించి హిందూస్థాన్ నౌకా నిర్మాణ సంస్థ తోనేకాక కేంద్ర ప్రభుత్వం కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖతోకూడా చర్చించగలమని మంత్రి హామీ ఇచ్చారు.

"ఒక వక అత్యయిక పరిస్థితి ఏర్పడితే ఈ పరీక్ష లేమిటో ఇంకా?"

నిజాం నవాబు విద్యుచ్ఛక్తి బకాయి

హైదరాబాద్, మార్చి 27—1961-62 సంవత్సరంలో విద్యుచ్ఛక్తి వాడకానికింద నిజాం నవాబు 17,62 843.48 రూపాయలు రావలసివున్నట్టు నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి నేడు అసెంబ్లీలో చెప్పారు.

లోగడ నిజాం నవాబుకు కలిగించిన కొన్ని సౌకర్యాల విషయంలో న్యాయశాస్త్ర సలహా కోరడం జరిగిందని, త్వరలో ఒక రాజీ జరవచ్చునని మంత్రి అన్నారు.

వరి పంట దిగుబడి అభివృద్ధి పథకాలు

పది జిల్లాలకు చెందిన 150 బ్లాకులలో అమలు జరపాలని రాష్ట్రప్రభుత్వ సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా పది జిల్లాలలోని 150 బ్లాకులలో మూడు సంవత్సరాలపాటు వరిపంట దిగుబడి అభివృద్ధి పథకాలను అమలు జరపాలని సంకల్పించినట్టు రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

1963 వ సంవత్సరంనుంచి ఈ పథకాలను అమలుజరపాలని సంకల్పించినట్లు ఆయన చెబుతూ యిందుకు 171.83 లక్షల రూపాయలు ఖర్చుకాగలవని అంచనా వేయబడినదన్నారు.

మిగుల భూమి పంపకం

భూ సంస్కరణల అమలువల్ల మిగులగల భూమిని వ్యవసాయ సంఘాలకు అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం సూచించినదని. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటున్నదని రెవెన్యూమంత్రి నేడు అసెంబ్లీలో శ్రీ పి వి. రమణయ్య చెప్పారు.

శ్రీ కె గోవిందరావు ప్రశ్నకు రెవెన్యూ మంత్రి సమాధానమిస్తూ శిస్తులు ఎక్కువ వసూలు చేయబడిన సందర్భంలో ఆ సొమ్మును రాబోయే కిస్తీల కింద సర్దుబాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించినదన్నారు.

ఇందిరా గాంధి అమెరికా పయనం

న్యూఢిల్లీ, మార్చి 27—అమెరికాలో పర్యటన జరపి ఉపన్యాసాలు చేసే నిమిత్తం శ్రీమతి ఇందిరా గాంధి నిన్న రాత్రి ఇక్కడినుంచి బయలుదేరి వెళ్ళారు. ఆమె తిరిగి ఏప్రిల్ 14 వ తేదీన రాజధానికి వస్తారు.

పాలం విమానాశ్రయంలో ఆమెకు వీడ్కోలు చెప్పిన వారిలో ప్రధాని నెహ్రూ కూడా వున్నారు.

సైనిక దళాలలో చేరిన విద్యార్థులు

తగు సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం అభిమతమని కేంద్ర విద్యామంత్రి ప్రకటన

అయితే పరీక్షలకు హాజరుకాకుండా వారికి డిగ్రీలు ఇవ్వడం సాధ్యంకాదని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 27—

అత్యయిక స్థితిలో సైన్యంలో చేరే విద్యార్థులకు అన్ని విద్యా సౌకర్యాలు కలుగ చేయడానికి ప్రభుత్వం ఇష్టపడుతుందని, అయితే పరీక్షలకు హాజరు కాకుండా వారికి డిగ్రీలు ఇవ్వకూడదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ శ్రీమాలి నేడు లోకసభలో ప్రకటించారు,

ఈ సమస్యను పరిశీలించి, ఏ విధమైన అభ్యంతరాలు లేనట్లయితే దానికై తగు నిబంధనలు రూపొందించవలసిందిగా విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లను యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ కోరిందని డాక్టర్ శ్రీమాలి చెప్పారు.

పంజాబ్, రాజస్థాన్, ఆంధ్ర, ఢిల్లీ యూనివర్శిటీలు ఈ విషయమై అప్పటికే తగు తర్యలు తీసుకొన్నవని మంత్రి తెలియజేశారు.

అత్యయికస్థితి కాలంలో సాయుధ దళాలలో చేరే విద్యార్థులకు సౌకర్యాలు కల్పించే విషయమై వివిధ విశ్వ విద్యాలయాలు చేసిన ప్రతిపాదనలను యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ పరిశీలించింది. యూనివర్శిటీ పరీక్షలకు హాజరుకాకుండా డిగ్రీలు ఇవ్వడం మినహా, అవిధంగా సైన్యంలో చేరిన విద్యార్థులు తిరిగి వచ్చిన తర్వాత తమ కోర్సులను పూర్తి చేసుకొనడానికి, పరీక్షలకు హాజరు కావడానికి తగిన సౌకర్యాలన్నింటిని కల్పించడానికి అంగీకరించిందని శ్రీ భక్త దర్శన్‌కు విద్యామంత్రి తెలియజేశారు.

1963 మార్చి 28 గురువారం
శోభకృత్నామ సంవత్సరం
చైత్ర శుద్ధ తదియ
తదియ ఉ॥ 6 33
దాటితే: తె॥ 3 20
తరువాత సా॥ 6-24
వర్జ్యం ఉ॥ నుంచి 6-59 వరకు
తె॥ 5-19
1963 మార్చి 29 శుక్రవారం
శోభకృత్నామ సంవత్సరం
చైత్ర శుద్ధ పంచమి
పంచమి రా॥ 12 37
కృత్తిక సా॥ 4-14
శే॥ నక్షత్రం ఉ॥ నుంచి 6 44 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

తెలుగులో పరిపాలన

ప్రజలు భాగస్వాములు కాగలిగిందే ప్రజా ప్రభుత్వం ప్రభుత్వంలో ప్రజల భాగస్వామ్యం ఎన్నికల సందర్భంలో తమ ప్రతినిధులను యెన్నుకొనడానికి మాత్రమే పరిమితం కారాదు ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు వారు తెలుసుకొంటూ వుండాలి, పరిపాలనా విషయాల పట్ల ఎల్లవేళలలో వారు శ్రద్ధాసక్తులను కనబరుస్తూ వుండాలి. అప్పుడే వారు ప్రభుత్వంతో సరిగా సహకరింప గలగుతారు ఇది జరగడం రాష్ట్రాల పరిపాలన రాష్ట్ర భాషలలో కొనసాగినప్పుడే.

భాషా రాష్ట్రాలు లేని కాలంలో ప్రజలకు తెలియని భాషలో రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారాలను కొనసాగించడం తప్పనిసరి అయివుండవచ్చు. ఇప్పుడు కూడా ఇదే విధంగా జరగవలసిన అగత్యం ఎంత మాత్రం లేదు.

అయితే, రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలను పూర్తిగా రాష్ట్ర భాషలోనే నడపడానికి కొన్ని సాధక బాధకాలు ఈనాటికి కూడా లేవని మాతాత్పర్యం కాదు. శాసన నిర్మాణానికి, ప్రభుత్వ నిర్వహణకు, న్యాయ విచారణకు, ఆధునిక యుగంలో అవసరమైన పారిభాషిక పదజాలం మనకు పూర్తిగా లేదు. ఇదొక తీవ్ర ప్రతిబంధకమైనా, ప్రయత్నం చేస్తే దీన్ని తొలగించుకొనవచ్చు.

దేశభాషలలో ప్రభుత్వ వ్యవహారాలన్నింటిని కొనసాగించడానికి వీలుగా వాటిలో పారిభాషిక పదకోశాలను సిద్ధం చేయడానికి కేంద్ర ప్రభుత్వమేమి, రాష్ట్ర ప్రభుత్వాలేమి ఇప్పటికే ప్రయత్నిస్తున్నాయి. ఇట్టి పదకోశాలు కొన్ని అప్పుడే వెలువడినాయి కూడా. మన రాష్ట్రానికి సంబంధించినంతవరకు క్షేత్రశేషులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు అసెంబ్లీ స్పీకరుగా ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆయన సిద్ధం చేయించిన పదకోశాన్ని ముద్రించినామని, జనవరి మరి రెండు నెలలలో దాన్ని ప్రభుత్వాధికారులకు అందజేయగలమని మొన్న అసెంబ్లీలో మన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు.

శ్రీ కాళేశ్వరరావుగారి కృషి ప్రశంసనీయమైనదే! కాని, కేంద్ర ప్రభుత్వం హిందీలో సిద్ధం చేయించిన పదకోశంలో కానవచ్చే లోపమే ఆయన చేయించిన దానిలో సంభవించకుండా తగు జాగ్రత్త తప్పనిసరి అయినా, ఇప్పుడు వాడుకలో గల ఏ మాటను వెలివేయరాదనే సూచనను ఉద్యోగులకు చేయవలసిందిగా ఆయనను కోరుతున్నాము. అవి ఏ భాషకు చెందినవైనా, మన నోట నలుగుతున్న మాటలన్నీ మన తెలుగుమాటలే. వాటిని నెట్టివేస్తే నష్టపడేది మనమే, మన తెలుగే!

కరంజియా

న్యూఢిల్లీ, మార్చి 27—"బ్లిట్జ్" పత్రిక సంపాదకుడు శ్రీ ఆర్. కె. కరంజియా అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షపదవికి పోటీచేసే ప్రతిపాదనను విరమించుకొన్నారు.

వాతావరణం

మద్రాసు, మార్చి 27 — రాగల 24 గంటల వరకు వాతావరణ సూచన: ఆంధ్రప్రదేశ్‌లో అన్నిజిల్లాలలోను కొద్దిచోట్ల ఒకటో రెండు చోట్ల వర్షం కావి. ఉదయములో కూడిన జల్లులు కాని పడవచ్చు.

బయటుంది వాడుకలో గల కొన్ని మాటలను— సామాన్య ప్రజలకు కూడా అర్థమౌతున్న కొన్ని పదాలను—అవి అన్య భాషా పదాలన్న కారణాన త్రోసిపుచ్చే ప్రయత్నం రెండింటికీ సమానంగా జరిగింది.

జిల్లా, తాలూకా, ఫిర్కా, కచ్చేరీ, రాజా, కోర్టు, జెయిలు, పోస్టు, నజరానా, ఈనాము, మునసబు మేజిస్ట్రేట్, తాసిల్దార్, కలెక్టర్, నోటీసు, అజెండా, బిల్లు, రసీదు—ఈ విధంగా కొన్ని వేల అన్య భాషా పదాలు ఇప్పుడు చెలామణిలో వున్నాయి. వీటి నన్నింటిని కాకపోయినా, వీటినుంచి వీలైనన్నింటిని త్రోసివేయడానికి మన పారిభాషిక పదకోశకర్తలు చేసిన—చేస్తున్న—ప్రయత్నం ఎంతమాత్రం హర్షించదగింది కాదు.

నిజానికి ఇది కొత్త ప్రయత్నం కాదు. ఉదాహరణకు, మన కందుకూరి వీరేశలింగం పంతులుగారు "పోలీసు" అంటే "అరక్షకభటు" డని, కలెక్టర్ అంటే "మండల కరగ్రాహి" అని, జిల్లాజడ్జి అంటే "మండల దండనాథు"డని, రైల్వే అంటే "అయోమార్గ" మని వాడుకలోగల తేలికమాటలకు సంస్కృతంలో (నోరు తిరగని) ప్రత్యామ్నాయ పదాలను సృష్టించడానికి ప్రయత్నించారు. ఆయన ప్రయత్నంవలె ప్రస్తుతం మన పారిభాషిక పదకోశకర్తలు చేస్తున్న ప్రయత్నం కూడా విఫలమై తీరుతుంది. ప్రభుత్వం తన పలుకుబడిని వినియోగించి ఈ పదజాలాన్ని ప్రచారంలోకి తీసుకు రావడమే ఒకవేళ జరిగితే, అందువల్ల మన భాషకు విశేషమైన అపకారం జరుగుతుంది.

ఒకభాష వృద్ధిలోకి రావడం అన్యభాషా పదాలను సంతోషంగా స్వీకరించినప్పుడే! ఇంగ్లీషు ప్రస్తుతం ప్రపంచ భాషగా చెల్లడం ప్రపంచ భాషలన్నింటినుంచి తనకు అవసరమైన పదాలన్నింటిని అది తీసుకొంటున్నది కనుకనే.

ఇరవై శాఖలకు సంబంధించిన వ్యవహారాలను తాలూకా స్థాయికి, అంతకు తక్కువ స్థాయికి చెందిన 4700 ఆఫీసులలోనే తెలుగులోనే నడపవలసిందిగా తాము ఇదివరలోనే ఉత్తరువు జారీ చేసినట్టు ప్రకటించిన ముఖ్యమంత్రిని ఈ చర్యకు అభినందిస్తూ, కాళేశ్వరరావుగారు సిద్ధం చేయించిన పదకోశంలోకి యెక్కినా, యెక్కకపోయినా, ఇప్పుడు వాడుకలో గల ఏ మాటను వెలివేయరాదనే సూచనను ఉద్యోగులకు చేయవలసిందిగా ఆయనను కోరుతున్నాము. అవి ఏ భాషకు చెందినవైనా, మన నోట నలుగుతున్న మాటలన్నీ మన తెలుగుమాటలే. వాటిని నెట్టివేస్తే నష్టపడేది మనమే, మన తెలుగే!

"40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు"

ఈ నిష్పత్తిపై పాఠశాలలలో టీచర్లను నియమించినట్టు అసెంబ్లీలో మంత్రి వెల్లడి

ఆర్థికపరిస్థితి మెరుగుపడినప్పుడు అవసరమైతే పునఃపరిశీలన జరుగుతుందని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

రాష్ట్రంలోని పాఠశాలలలో 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని నియమించే పద్ధతిని ఆమోదించి, అమలు జరపడం జరిగిందని, ప్లానింగ్ కమిషన్ ఈ నిష్పత్తిని ఆమోదించి, సిఫార్సు చేసిందని, ఆర్థిక పరిస్థితి మెరుగుపడినపుడు అవసరమైతే దీనిని తిరిగి పరిశీలించడం జరుగుతుందని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు మొన్న అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ శ్యామసుందరం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ పై విధంగా తెలియజేశారు.

మరొక అనుబంధ ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, వలభైమంది కంటె ఎక్కువ విద్యార్థులు వున్నప్పుడు అదనంగా ఉపాధ్యాయుని ప్రభుత్వం నియమించిందని చెప్పారు.

ఎనభైమంది విద్యార్థులున్న పాఠశాలలో కూడా ఇద్దరు ఉపాధ్యాయులు లేని సంఘటనలను సభ్యులు ప్రస్తావించగా ఇది తన దృష్టికి రాలేదని మంత్రి అన్నారు.

పాఠశాలలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలని నిబంధనలో వుండవచ్చునని, అయితే అక్కడ నిజానికి ఒక ఉపాధ్యాయుడే వుండ వచ్చునని స్పీకర్ అన్నారు.

ఇటువంటి సంఘటనలు తన దృష్టికి తీసుకొనివస్తే తగు చర్యలు తీసుకొంటానని మంత్రి చెప్పారు.

ఇటువంటి సంఘటనలు చాలా కలవని, వాటినన్నిటిని వివిధ పర్యాయాలు మంత్రి దృష్టికి తీసుకొని రావడం సాధ్యం కాదని, విచారణ జరిపి ఈ కేసులను కిషగౌడ వలసిన బాధ్యత మంత్రిదని సభ్యులు అన్నారు

ఉపాధ్యాయుల జీతాల సమస్యను మంత్రి ప్రస్తావిస్తూ తరచుగా ఉపాధ్యాయులను జీతాలు చేసే వారికి ఇబ్బందులు కలిగిస్తుండడం భావ్యంకాదని వ్యక్తిగతంగా తాను భావిస్తున్నానని చెప్పారు.

ప్రాథమికోపాధ్యాయుల విషయంలో ప్లానింగ్ శాఖకు విజ్ఞప్తులను పంపుకొనవచ్చునని ఆయన అన్నారు

భార్య, భర్తకూడా ఉపాధ్యాయ వృత్తిలోనేవుంటే వారిరువురిని ఒకేచోట వేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు సంగతి మంత్రికి తెలుసా? అని ఒక సభ్యుడు ప్రశ్నించాడు.

తనకు ఆ ప్రభుత్వ ఉత్తరువు సంగతి తెలియదని మంత్రి సమాధానమిచ్చారు.

తన శాఖకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను గురించి తనకు తెలుసునని, ఇతర శాఖలకు చెందిన ప్రభుత్వ ఉత్తర్వులను తెలుసుకోవలసిన అవసరం తనకు లేదని ఆయన అన్నారు.

దానిపై, ఆ ఉత్తర్వు విద్యాశాఖచే జారీ చేయబడినదేనని ఆ సభ్యుడు సూచించాడు.

విద్యాశాఖ ఎంతమందిని తరచుగా జీతాలు చేస్తున్నదీ తెలియజేయాలని మరొక సభ్యుడు కోరాడు.

కాని ఇంతలో మరొక ప్రశ్న ప్రారంభించ వలసిందిగా స్పీకర్ ఉత్తర్వు చేశారు.

మంత్రుల వసతి

మంత్రులు నివసిస్తున్న గృహాలు, వాటికి ప్రభుత్వం చెల్లించే అద్దె విషయంలో మొన్న అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల విషయంలో ప్రస్తావించబడింది.

ఆత్యయికస్థితి దృష్ట్యా మంత్రుల గృహాలకు అధిక మొత్తం అద్దెలు చెల్లించడానికి జడులు వారిని ఎం. ఎల్. ఎ. క్వార్టర్సుకు మార్చడం మంచిదని కాంగ్రెసు సభ్యుడు శ్రీ ఏ. గున్నయ్య సూచించారు.

అవసరమైతే వారు రెండు క్వార్టర్లు కలిపి తీసుకొన వచ్చునని ఆయన చెప్పారు.

"ఆ విధంగా చేస్తే మంత్రులంటే కొంత మోజుకూడా తగ్గుతుంది అధ్యక్షా" అని ఆయన ఛలోక్తిగా అన్నారు (నవ్వులే నవ్వు)

దీనికి ఎడ్యుకేషనల్ మంత్రిజీ సమాధానం చెబుతూ మంత్రులకు కొంత హుందా అవసరమని అందువల్ల వారికి అటువంటి సౌకర్యాలు కల్పించడం జరిగిందని చెప్పారు.

ఆంటే దాని అర్థం ఎం. ఎల్. ఏ. లందరకూ హుందా లేదనా? అని వెంటనే శ్రీ చెన్నెటి విశ్వనాథం ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కలుగజేసికొని, ఎండోమెంట్సు మంత్రిజీ అన్నదాట్లో అర్థం ప్రతిపత్తి అని కాని హుందాతనం కాదని చెప్పారు.

శ్రీ విశ్వనాథం కూడా కొంతకాలం మంత్రిగా వున్నప్పుడు మంత్రులకు ఇచ్చే గృహంలో వున్నారేకాని ఎం. ఎల్. ఏ క్వార్టర్స్‌లో లేరని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ చెన్నెటి విశ్వనాథం దీనికి సమాధానం చెబుతూ, తనకు మంత్రిగా వున్నప్పుడు ఎంత హుందాతనం వుందో కానన సభ్యునిగా కూడా అంతే కలదని చెప్పారు.

శ్రీ టి. కె ఆర్. శర్మ అడిగిన ప్రశ్నకు మంత్రిజీ శ్రీమతి పద్మజాక్షి సమాధానం చెబుతూ, మంత్రుల గృహాలకు చెల్లించే అద్దెలు, వాటికోసం అయ్యే ఇతర వ్యయాల లెక్కలను ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ సందర్భంలో జోక్యం చేసుకుంటూ, 70, 80 వేల రూపాయలతో మంత్రులకు చిన్నగృహాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు.

అటువంటివి అవు గృహాలు నిర్మించాలని తాము తలపెట్టామని ఆత్యయికస్థితి దృష్ట్యా వాటిని వాయిదా వేశామని ఆయన అయన తెలిపారు.

కానన సభ్యులకు ఎక్కువ సౌకర్యాలు కల్పించాలన్నది. ప్రభుత్వం ఉద్దేశ్యమని. ఈ విషయమై ఒక బిల్లు రూపొందించబడిందని ఆత్యయిక స్థితివల్ల ఇదికూడా వాయిదా వేయవలసివచ్చిందని ఆయన అన్నారు.

మంత్రులకు ఇచ్చిన గృహాల మరమ్మతులకు అయ్యే వ్యయం పదివేలకు మించరాదని గరిష్ఠ పరిమితి విధించబడిందని ముఖ్యమంత్రి తెలియ జేశారు.

అయితే ఇది అద్దెకు తీసుకొన్న గృహాలకు మాత్రమే వర్తిస్తుందని, ప్రభుత్వ భవనాలకు కాదని ఆయన వివరించారు.

ప్రధాని నెహ్రూ మద్రాసు ప్రయాణం

మద్రాసు, మార్చి 27— ప్రధాని నెహ్రూ మే నెల మొదటి వారంలో మద్రాసు వస్తారని తెలుస్తున్నది.

ఈజిప్టు, సూడాన్ మొదలైన దేశాల పర్యటనకు మొన్న 23 వ తేదీన బయలుదేరి వెళ్ళిన ఉపరాష్ట్రపతికి పాలం విమానాశ్రయంలో వీడ్కోలిస్తున్న శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి

జయమంగళి నదిపై రిజర్వాయర్ నిర్మాణం

కొనసాగించవలదని మైసూరుప్రభుత్వానికి లేఖ వ్రాసినట్టు అసెంబ్లీలో మంత్రి వెల్లడి

దీనివల్ల పరిగి చెరువుకు నీటి సరఫరా నిలిచిపోగల ప్రమాదం కలదని విశదీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

తుంకూరు జిల్లా కోరటగేరి తాలూకాలో తీతంవద్ద జయమంగళి నదిపై రిజర్వాయర్ నిర్మాణం పనిని కొనసాగించవలదని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైసూరు ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాసినట్టు మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో చెప్పారు.

ఆక్కడ ఆ రిజర్వాయరును నిర్మిస్తే పరిగి చెరువుకు నీటి సరఫరా వుండజాలదని ఆయన అన్నారు

ఈ లేఖ వ్రాసి ఎంతకాలమైనదని ప్రశ్నించగా ఖచ్చితంగా ఆ తేదీని మంత్రి పేర్కొనలేకపోయారు. ఈలేఖకు మైసూరు ప్రభుత్వం ఎట్టి సమాధానం వ్రాయలేదన్నారు.

మరొక ప్రశ్నకు మంత్రి సుబ్బారెడ్డి సమాధానమిస్తూ తుంకూరు జిల్లా పవగడ తాలూకా నాగలమ్మ డాక్ గ్రామం వద్ద పెన్నార్‌నదిపై ప్రాజెక్టును నిర్మించాలన్న మైసూరు ప్రభుత్వ ప్రతిపాదనపై చీఫ్ ఇంజనీర్ నివేదిక కోసం ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే పేరూరు ప్రాజెక్టు వల్ల ఆనంతపురం జిల్లాలోని ఆ ప్రాజెక్టు ప్రాంతపు రైతులకు ఉపయోగం వుండజాలదన్నారు.

చీఫ్ ఇంజనీర్ నివేదిక చేరిన తర్వాత మైసూరు ప్రభుత్వానికి అత్యంతరం తెలిపే విషయం పరిశీలించదగినదని మంత్రి వివరించారు.

పోచంపాడు ప్రాజెక్టు

66 శతకోటి ఘనపుటడుగుల నీటి వినియోగానికి పోచంపాడు ప్రాజెక్టుకు కేంద్రం అనుమతించగలదని విశ్వసిస్తున్నట్టు శ్రీ సుబ్బారెడ్డి చెప్పారు.

శ్రీ ఛాట్టం శ్రీరామమూర్తి ప్రశ్నకు శ్రీ సుబ్బారెడ్డి జవాబు చెబుతూ, ద్వితీయ ప్రణాళికలో మిగిలిన నాలుగు నీటి పారుదల పథకాలను పూర్తి చేయడానికి కేంద్ర జలవిద్యుత్ సంస్థ అనుమతించవలసి వున్నదన్నారు.

తృతీయ ప్రణాళికలో ఆరు నీటి పారుదల, వరద నిరోధక పథకాలకు, ఆరు విద్యుచ్ఛక్తి పథకాలకు అనుమతి లభించవలసి వున్నదని ఆయన తెలిపారు.

అన్ని పాఠశాలలలో జాతీయక్రమశిక్షణపథకం

ఆరుకోట్ల రూపాయల ఖర్చుతో నిర్వహణ

దీని విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 27—

దేశంలోని అన్ని పాఠశాలలలోను ప్రవేశపెడుతున్న జాతీయ క్రమశిక్షణ పథకంపట్ల ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఉద్బోధించారు.

ఈ పథకం రానున్నతరాల వారిలో జాతీయ సమైక్య భావాన్ని, దేశభక్తిని పెంపొందించడానికి తోడ్పడగలదని ఆయన అన్నారు.

ఇక్కడి నేషనల్ స్టేడియంలో ఏర్పాటైన జాతీయ క్రమశిక్షణ పథకం దినోత్సవాలకు శ్రీ మొరార్జీ నిన్న ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో ప్రసంగిస్తూ పైవిధంగా చెప్పారు.

ఈ పథకం కింద పాఠశాలకు వెళ్ళే బాల బాలిక లందరికి తగు శిక్షణ గరపాలని ప్రభుత్వం నిశ్చయించ దండపి ఆయన తెలిపారు.

జాతీయ క్రమశిక్షణ పథకంపట్ల తనకు ఎంతో ఆసక్తి కలదని, 1954 నుంచి తనకు ఈ పథకంతో సంబంధం కలదని. దీనివల్ల మొదటగా జనరల్ ఛాన్సే ప్రవేశపెట్టాలని శ్రీమురార్జీ వివరించారు.

ఈ పథకాని కయ్యే ఖర్చుకంటే దీనివల్ల కలిగే ఫలితాలే హెచ్చుగా వుండగలవని ఆయన అన్నారు.

తొలుత కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి స్వాగతోపన్యాస మిస్తూ, ఈ పథకం వల్ల పూర్వం కొంత వ్యతిరేక ప్రకటిత మైనప్పటికీ దీనివల్ల కలిగిన ప్రయోజనాలను ఇప్పుడు అందరు గ్రహించారని చెప్పారు.

ఈ పథకాన్ని వ్యాప్తం చేయడానికి ఆరు కోట్ల రూపాయలను కేటాయించినందుకు ఆయన ఆర్థిక మంత్రికి అభినందనలు తెలియజేశారు.

ఈ ప్రారంభోత్సవ సమావేశానికి కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులుకూడా హాజరైనారు.

ఈ పథకం క్రింద శిక్షణ గరపే నిమిత్తం దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలి వెళ్ళేను మారు 600 మంది ఇన్‌స్ట్రక్టర్లు కూడా ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

1962 లో విమాన ప్రయాణీకుల సంఖ్య

పది లక్షలకు మించినట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27 — మన దేశంలో గత ఏడాదిలో విమానాలలో ప్రయాణం చేసినవారి సంఖ్య పది లక్షలు మించినదని, దీనివల్ల పౌర విమాన యానం గణనీయమైన పురోభివృద్ధిని సాధించి నట్టయినదని కేంద్ర రవాణా కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖలోని కమ్యూనికేషన్‌లు పౌర విమాన యాన శాఖవారు అందజేసిన నివేదికద్వారా తెలియవచ్చింది.

దేశంలోగల రెండు విమాన సంస్థలకు చెందిన విమానాలలో 1962లో మొత్తం 10 71,511 మంది ప్రయాణం చేశారని, 1961 లో 9,73,941 మంది. 1960 లో 8,55 203 మంది ప్రయాణం చేశారని ఆ నివేదికలో తెలియజేశారు.

పదేళ్ళ క్రిందట, 1952లో 4,34,480 మంది, 1947లో రెండున్నర లక్షలమంది మాత్రమే విమానాలలో ప్రయాణంచేశారట

కరీంగంజ్, మార్చి 27—కిందటి సంవత్సరం మే నెల నుంచి పిల్లైట్ జెయిల్‌లో బైదీలుగా వున్న నలుగురు కొందజాతి పట్టుబడుల మొన్న శుక్రవారంనాడు కరీంగంజ్‌లో ఇండియా పోలీసులకు తూర్పు పాకిస్తాన్ పోలీసులు అప్పగించారు.

నాగవిద్రోహులు కొందరు నాగప్రాంతం నుంచి పాకిస్తాన్‌కు పలాయనమై వెళ్ళినప్పుడు తమ ఆయుధాలను కొందజాతి ప్రజలచేత బలవంతంగా పోయించినారట

ఇతర దేశాలకు అమెరికా సహాయం

మొదట కెనెడీ వేసిన అంచనాలలో 20 కోట్ల డాలర్ల కోతబడగల సూచన

వాషింగ్టన్, మార్చి 27—

అమెరికా ప్రెసిడెంట్ కెనెడీ ఏప్రిల్ రెండవ తేదీన కాంగ్రెస్‌కు విదేశీ సహాయాన్ని గురించిన సందేశాన్ని అందజేయగలరని తెలియవచ్చింది.

గత జనవరినెలలో ప్రెసిడెంట్ తాను గామించిన బడ్జెట్టు ప్రసంగంలో వచ్చే జులై ఒకటవ తేదీనుంచి ప్రారంభం కానున్న సంవత్సరంలో 40,000 లక్షల డాలర్ల మేరకు విదేశ సైనిక ఆర్థిక సహాయం వుండగలదని అంచనా వేస్తున్నట్టు తెలిపారు.

ఇపుడు ఆయన ఈ సహాయంలో 20 కోట్ల డాలర్లు తగ్గించవచ్చునని తెలుస్తుంది.

గతవారంలో ప్రెసిడెంట్ కెనెడీకి విదేశీ సహాయంలో కొంతకోతను సూచిస్తూ ప్రత్యేక సందేశం తన నివేదిక సమర్పించింది.

డెమొక్రాటిక్ పార్టీకి చెందిన సెనేటర్ హ్యూబర్ట్ హంఫ్రీ నిన్న మాట్లాడుతూ ఆ నివేదిక ప్రకారం విదేశీ సహాయంలో కొంత కోత అవసరమని తాను భావిస్తున్నానన్నారు.

ఈ నివేదికను అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ నిర్వాహకుడు డేవిడ్‌బెల్ ఆమోదించారు.

వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో గ్రీస్, ఇజ్రాయిల్, నేషనలిస్టు చైనాలకు, మలయా, వెనిజులా, సౌదీ అరేబియాలకు మరి కొంతకాలం తర్వాత అమెరికా తన సహాయాన్ని నిలుపుదల చేయవచ్చునని బెల్ సూచించారు.

సర్దార్ శార్దూల్ సింగ్ కవీస్‌హర్ నిర్యాణం

న్యూఢిల్లీ, మార్చి 27—పెక్కు సంవత్సరాలు అఖిల భారత కాంగ్రెసు కమిటీ సభ్యుడుగా వున్న సర్దార్ శార్దూల్ సింగ్ కవీస్‌హర్ నిన్న ఇక్కడ 73 వ యేట మరణించారు.

భారత వైమానిక కళాశాలలో విమాన భోదకుల శిక్షణ తరగతులలో విద్యార్థులను ఎన్నిక చేయడానికి మేనెలలో జరగవలసిన పరీక్షలు వాయిదా పడినట్టు న్యూఢిల్లీ వార్త.

(4 వ పేజీ తరువాయి)

(3) చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం ప్రకారం ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని భూభాగాన్ని విభజించడం జరగలేదు. ఆసియాలోని ఈ ప్రాంతంలో శాంతి పరిరక్షించి, ప్రపంచ శాంతి భద్రతలను పటిష్టం చేయడమే దాని లక్ష్యం. ఈ ఒప్పందం వల్ల యథాతథస్థితికి ఏవిధంగాకూడా భంగం కలగదంలేదు.

"జమ్మూ - కాశ్మీర్ పరిస్థితిలో మార్పు సాధిస్తున్నది పాకిస్తాన్ కాదు. భారత స్థితిని మార్చివేసింది ఇండియామే.

"గడచిన నాలుగేళ్ళుగా ఆ రాష్ట్రంలో దన పాయుధ బలాలను, ఆయుధాలను పెంచింది. ఇది 1948 జనవరిలో భద్రతా సంఘం ఆమోదించిన తీర్మానానికే భంగకరమైనదే అయినా ఆ పరిస్థితిని సరిదిద్దే ఉద్దేశంతో నిస్సైనికం చేయాలన్న 1948 ఆగస్టు 13 వ తేదీ నాటి సమితి కమిషన్ తీర్మానానికి కూడా విరుద్ధం.

"1948 ఆగస్టు 13 వ తేదీ నాటి సమితి కమిషన్ తీర్మానంలోని రెండవ భాగం లక్ష్యానికి అనుగుణంగా పాకిస్తాన్ సేనలను, భారత సేనలలోని అధిక భాగాన్ని ఒకేసారి ఉపసంహరించుకొనడానికి వీలుగా ఇండియాలో ఏకక్షణంలోనైనా శాంతి ఒప్పందం కుదుర్చుకొనడానికి పాకిస్తాన్ సంసిద్ధమే.

"చైనా-పాకిస్తాన్ సరిహద్దు ఒప్పందం తాత్కాలికమైనదే. జమ్మూ - కాశ్మీర్ భూభాగం ప్రతిపత్తికి అది భంగం కలిగించలేదు. ఆ ప్రాంతాన్ని నిస్సైనికం చేయాలన్న సూత్రాలకు కూడా అది భంగకరం కాదు.

"చైనాకు పాకిస్తాన్ ఒక చదరపు అంగుళం భూమిని కూడా అప్పగించలేదు. చైనా ఆధీనంలో వున్న 750 చదరపుమైళ్ళ భూభాగాన్ని పాకిస్తాన్ పొందగలిగింది.

"భారత ప్రభుత్వం ఆరోపణలను ఖండించి, పరస్పరగౌరవం ప్రాతిపదికపై ఉభయదేశాల చరిత్రాత్మకపు హక్కులకు, జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా పాకిస్తాన్, చైనాలు కుదుర్చుకున్న ఒప్పందము న్యాయమైనదని నిరూపించడానికి మావద్ద అవసరమైన సాక్ష్యం కలదు."

764 మంది పాకిస్తానీయులు

అస్సాంకు వలసవచ్చినట్టు వార్త

షిల్లాంగ్, మార్చి 27— తూర్పు పాకిస్తాన్‌లోని హజాంగ్స్ తెగకు చెందిన 764 మంది ఈ నెల 23వ తేదీన షిల్లాంగ్‌కు వలస వచ్చారని అస్సాం ఆర్థిక మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నిన్న శాసన సభలో తెలియజేశారు.

తూర్పు పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాక వర్గాలను అక్కడి ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు తమకు వార్తలు చేరినవని, ప్రత్యేకించి మైమెన్‌సింగ్ జిల్లాలోని మైనారిటీ వర్గాలను అనేక బాధలకు గురిచేస్తున్నదని తెలియవచ్చిందని ఆయన చెప్పారు.

మార్చి 23వ తేదీన ఇక్కడకు వలస వచ్చిన పాకిస్తానీయులవద్ద ప్రయాణ పత్రాలు లేవని తెలిపారు.

తూర్పు పాకిస్తాన్‌లో తమకు భద్రత లేని కారణంగాను, ఆర్థిక మాంద్యం ఏర్పడినందువల్లను, కామరూప్ జిల్లాలోని (అస్సాం)కు మారికటా గ్రామంలో భూములు పలవంతమైనవని తెలియవచ్చిన దృష్ట్యాను అస్సాంలోకి ప్రవేశించినట్టు వలస వచ్చినవారు తెలిపారని శ్రీ అహ్మద్ వివరించారు.

వలస వచ్చిన వారిలో చాలమంది కూలీలేనని, కొంతమంది మాత్రం ఆస్తులను విడిచి వచ్చినవారు కలరని మంత్రి వెల్లడించారు.

హైదరాబాద్‌లో పతే మైదాన్ క్లబ్

ఉగాదినాడు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27—ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నిన్న ఇక్కడ పతే మైదాన్ క్లబ్‌కు ప్రారంభోత్సవం చేశారు.

క్రీడాకారులను, క్రీడాభిమానులను సన్నిహితం చేయడానికి ఆంధ్రప్రదేశ్ క్రీడా మండలివారు ఈ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్లబ్‌లో వివిధ క్రీడలు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరిగాయి. పతే మైదాన్ స్టేడియంలో ఈ క్లబ్‌ను నెలకొల్పారు.

క్లబ్ నెలకొల్పినందుకు ముఖ్యమంత్రి క్రీడామండలివారిని అభినందించారు. స్టేడియం నిర్మాణానికి జరుగుతున్న కృషికి శ్రీ సంజీవరెడ్డి సంతృప్తి వెలిబుచ్చారు. ఈ స్టేడియంలో త్వరలోనే ప్రథమ శ్రేణి టెస్ట్ పోటీ జరుగుతుందనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వెలిబుచ్చారు.

అంతకుముందు క్రీడామండలి అధ్యక్షుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ క్లబ్ లక్ష్యాలను వివరించారు. ఇంతవరకు క్లబ్‌లో 900 మంది సభ్యులుగా చేరారని ఆయన చెప్పారు.

కేంద్ర హోంమంత్రి అస్సాం పర్యటన

వచ్చేనెలలో సంభవం

కలకత్తా, మార్చి27— అస్సాం ముఖ్యమంత్రి శ్రీ విమల ప్రసాద్ చాలిహా నిన్న ఇక్కడ దుర్గం విమానాశ్రయంలో పత్రికలవారితో మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి వచ్చే మాసంలో అస్సాం సందర్శించనున్నారని చెప్పారు.

తాను ఢిల్లీలో వున్నప్పుడు అస్సాంలోని పౌర రక్షణపథకాలు, తదితర వ్యవహారాలపై ప్రధాని నెహ్రూతో సంభాషించినట్టు ఆయన తెలియజేశారు.

"చైనావారు తిరిగి దాడి జరపగలరని మీరు భావిస్తున్నారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా ముఖ్యమంత్రి సమాధానమిస్తూ దాడి చేయాలనే తలంపు లేనిపక్షంలో సరిహద్దులో తిరిగి సేనలను సమీకరించడం దేనికి? అని ఎదురు ప్రశ్నించారు.

అన్నారు

తర్వాత ఇబ్రహీం ప్రసంగిస్తూ ఫరాకా బరాజ్ నిర్మాణం విషయంలో తాను సభవారికి అర్థమైన హామీ యిచ్చాన

సాహితీరంగం

మధురకవి శ్రీ నాళం కృష్ణారావు

శ్రీ

కొల్లా శ్రీకృష్ణారావు

కవి ఊహా పథ లో విహరించక దేశ కాల పాత్రల గుర్తెరిగి ప్రవర్తించడం శ్రేయం. శాశ్వత ఉద్యమాలే కాలం గడవక దేశంలో గల ఉద్యమాలను గుర్తించి నిర్జీవమై. నిద్రాణమై వున్న జాతిని మేలుకొల్పి సమాజ వికాసం కల్గించాలి. ఈ సత్యం గుర్తించి, భావ పరివర్తనం. నవ సంస్కారం కల్గించడానికి కలం పట్టి యావదాంధ్రావనిని తమ కవితామృత రసప్రవాహంలో ముంచి తేల్చి జాతికి, నీతికి జవం. జీవం చేకూర్చిన కవిశేఖరులలో కీర్తిశేషులు నాళం కృష్ణరావుగారొకరు. వీరు ప్రాచీనాధునిక కవితారీతుల నెరిగినవారు. "ఎల్లవారల కకారణ మిత్రులుగారె సత్కవుల్" అని పంకుసాల నృసింహకవి అన్నట్లు కృష్ణారావుగారు ఎల్లవారలకు "అకారణ మిత్రులు"

శ్రీ నాళం కృష్ణారావు 1880 వ సంవత్సరంలో జన్మించారు. రాజ మహేంద్రవరం వీరి నివాస స్థానం.

"గ్రంథ విలయంబు గల నరకంబు నందునైన నివసింప గాఁడింతుగాని, నేను
గ్రంథ విలయంబులేని స్వర్గంబునందు
నిమిష మేనియు నివసింప నిచ్ఛగింప"

అని గౌతమీ గ్రంథాలయమును నెలకొల్పిన సంస్కర్తలు. "మానవసేవ"అను పవిత్ర మానవత్రికను నిర్వహించి సారస్వతికంగా, సాంఘికంగా జాతికి ఉపకార మొనర్చిన దేశభక్తులు. పూజ్యపాదులు కందుకూరి వీరేశలింగం పంతులు గారితో గలిసి సంఘ సంస్కరణోద్యమంలో వీరెంతో కృషి చేశారు. స్వాతంత్ర్య సమరంలో దుమికి "వందేమాతరమ్" అను పవిత్ర గీతం ఆలపించి విద్యాభ్యాసానికి స్వస్తి చెప్పారు ఆ విమ్మట పట్టణ కాంగ్రెసు కార్యదర్శిగా ఎనలేని సేవచేశారు 'హితకారిణి' సమాజమునకు శాశ్వతార్థ్యులుగా వుండేవారు బ్రాహ్మమతంపై అభిమానం గలవారు ఆంధ్ర మహిళాగాన సభను స్థాపించి మహిళాభివృద్ధికి పాటుపడుతున్న శ్రీమతి నాళం సుశీలమ్మ గారు వీరి సతీమణి

పాపాయి, గోదారు ముద్దలు, గాంధి దశావతార లీలలు, వితంతు వివాహ చరిత్ర మీగడ తరకలు, తేనె చినుకులు, వెన్నెల వెలుగులు, గ్రంథాలయ సూక్తులు మొదలగు గ్రంథాలను రచించారు వీరు తరచుగా శేడగీతి. అట వెదుకలో పద్య రచన గావించే వారు కవిత మృదు మధురంగా వుండడంచేత వీరికి 'మధురకవి' అను బిరుదు కలిగినది. వీరు 1961 మార్చి 16 వ తేదీన వారి స్వగృహంలో పరమపదించారు.

"యౌవనంబును సౌందర్య మలరుగాక
ధనము నున్నతవంశంబు తనరుగాక
లేశమేనియు సద్విద్య లేనివాడు
శోభ గాంచడు నిర్గంధ సుమముపోలె."

అను పద్యమును నే నెప్పుడో చిన్నప్పుడు చదువుకొన్నాను. అది మనసునకు తగిలినప్పుడెల్ల ఆ పద్యం వ్రాసిన కవిని తెలుసుకొనవలెనని వారి గ్రంథాలను చదువవలెనని కుతూహలం రేకెత్తేది. చివరకు అది కృష్ణరావుగారి పద్యమని తెలిసినది. వారి కావ్యాలకై గాలించాను. కొన్ని మాత్రం లభించాయి. చదివినవన్నీ ఖండకృతులే.

ఖండకావ్యంతిరు పాశ్చాత్యమని కొందరంటారు. అందుకు నే సంగీకరింపలేను సంస్కృతంలో ఇట్టివి అతివేలములు. కాళిదాసు నుంచి పండితరాయలు వరకు ప్రహసనములేమి, ఏడులేమి, ఇటువంటి పేక్కు ఖండికలేమి విరాజిల్లినవి. ఖండ కావ్యంలో విషయ విస్తృతికి ఎడమీయక కథను కుంచించుకోవలెను.మహాకావ్యంలో అలాకాక విషయ వైశాల్యంతోపాటు కథారేఖలు చిలవలు పలవలుగా బయలుదేరుతాయి.అందుచేత ఖండకావ్యంలో కవి జాగరూకుడై మహార్థం వెలార్చవలసి వుంటుంది. మహాకావ్యంలో అలా గాక విషయప్రసారం చేయవచ్చు. కనుక మహాకావ్య నిర్మాణంకన్న ఖండ కావ్యనిర్మితి కత్తిపై నడకవంటిదని తేలినది

మీగడ తరకలు

శ్రీ కృష్ణరావుగారి ఖండ కృతులలో "మీగడ తరకలు" ఒకటి. ఇందులో అనేక విధాలైన పద్య కథలున్నవి. బాలురకు కథలన్న మిక్కిలి మక్కువ. వారి చిత్తైకాగ్రతకు, ఉల్లాసమునకు కథలు ఎంతో ఉపయుక్తాలుగదా! ఇందులోని కథలు బాల బాలికలకు, పండిత పామరులకు హృదయంగమంగా వున్నవి. "బంగారు పండ్లు" కథలో కర్తవ్యం, దీక్ష మున్నగు భావాలు మనోహరంగా శబలత ఒనర్చబడినవి. ముసలికాపు వాడొకడు మామిడి పెంకలను భూమిలో నాటుతూ వుంటాడు. ఆ మార్గంలో ఖోమే రాజు వానిని తిలకించి ఆ వృద్ధుని పెద్రివానిగా భావించి—

"విత్తుచున్నాడు మామిడి విత్తనముల
చెట్ల ఫలముల దాను భక్షింపదలచి
ఎంతకాలము జీవింప నెంచినాడొ?"

అని అనుకొని "కాలము రిత్తబుచ్చనేల?" అని ముసలివానిని ప్రశ్నిస్తాడు. అందు కాతడు—

"చెట్ల ఫలముల నే నపేక్షించికాదు
మున్ను మన పెద్దలందరు చన్నరీతి
నాచరించితి నంతియే అవనినాథ!"

అని ప్రత్యుత్తర మిస్తాడు. అందులో ఎంతో ఆర్థ మిమిడి వున్నదో! ఇనేవిధంగా బ్రూన్ సాహీకు, నినిని వాడు - పనిగడమూలం—ఒక సమితి ప్రతి కథ అద్భుత కళాఖండం పఠితల మనోవికాస విలాసమయం.

"అక్కరు నిర్వేదం"-ఒక ఖండిక. ఈ పట్టం భారత నారీమణి శీల గౌరవానికి, ధీరతకు కాబోవల మనవచ్చు. పాతివ్రత్యమే వారు రాజ ప్రతాపనింహుని భార్య. అక్కరు మేవారు సామ్రాజ్యాన్ని నాశ మొనర్చు తుండగా, పాతివ్రత్య దేశ రక్షణార్థం చంద్రాయుధాన్ని కేలబూని వంత కల్యాణి నెక్కి సమర భూమిని వీరవిహారం చేస్తుంది.

"కరుణ కిరవైన యా వాలుగన్నుదోయి
గ్రక్కుచున్నది విస్ఫులింగమూ నిపుడు
మొలక నవ్వల నొలికించు ముద్దు
మొగము
తురియుచున్నది దారుణ క్రోధ రసము"

అమెదైర్య,సాహసాలకు అక్కరు ఆశ్చర్య పడినాడు. రిపు భయంకరమై, దుర్నిరీక్ష్యమైన భారత మహిళా మతల్లికి క్షమాపణం చెప్పకొని తాను చేసిన పనికి పశ్చాత్తాపపడినాడు. ఇందలి ప్రతి పద్యం లోతైనదే కమై ధారా గంభీరమై వున్నది.

"నా జన్మభూమి" పద్యాలు చదివి నప్పుడు తెల్లు లిడ్డల మేను పులకరిస్తుంది. వీరి కవితలో దేశాభిమానం సర్వత్రా గోచరిస్తుంది. శైలి ప్రసాదగుణ భూయిష్ఠమై మృదు మధురమై అలరాడుతుంది.

"గ్రంథాలయ సూక్తులు" ఒక చిన్న ఖండ కావ్యం. అది యొంత చిన్నదో అంత మేరి కావ్యం. సంస్కృత భాషాలోపం అంతగా చూపక విస్పష్టమైన సరళ గంభీరమైన శైలి లోనే చిన్నకావ్యం పాఠకులకు అమూల్య నీతి రత్నాలను పనదన మిస్తున్నది ఇందలి కవిత కవికిగల ప్రత్యేకాభిరుచుల నుద్యోతింప జేస్తున్నది.

"నీట జీవుకుడు కాలదు విస్పు పెగకు
దొరల పాల్గాదు, దొంగలు దోచుకొనరు
అన్నదమ్ముల పాళ్కకు నలవిగాదు
మేటి విద్య ధనమునకు జేటులేదు"
కఠిత లడగించు కష్టముల్ తొలగదోయు
పావముల బాపు బన్నముల్ పాఱదోలు
మాంద్యమును మాన్పు దుఃఖముల్
మఱువజేయు
కావ్యములు మానవులుపాలి కల్పలతలు."

ఇట్టి ముద్దులొలుకు సుద్దులు లెక్కకు మిక్కిలి పూర్వకవుల సూక్తులు, స్వానుభవములను ఇందు చిన్న చిన్న పద్యములలో స్పష్టంగా వ్యక్తపరచారు. ఇనే వీరి రచనలోని ముఖ్య విశిష్టత.

"సద్యతకురావు, కళలకు జన్మభూమి
దర్మములు కాకరంబు నద్గతికి నెలవు
త్యాగములకిరవు, నీతికి తావలంబు
గ్రంథవిలయంబు సకలమంగళకరంబు
తల్లివలెసాకు, బోధించు తండ్రిరణి
వంతలడగించి రంజించు వత్తిదొరె
కాండలొనగూర్చు నెచ్చెల కానిలీల
గ్రంథవిలయంబు సాధింపరానిదేది?

ఇటువంటి పద్యములను వ్రాసిన కవులే సమాజసేవకులు. ఇట్టి పద్యాలే సంఘ కల్యాణ కారకాలు. వీరి గ్రంథాలనీవిధంగా పరిశీలిస్తే ఇట్టి మణిపూసలు కుప్పలు తెప్పలై మెప్పును గూర్చుతాయి.

భాషలో, ఛందస్సులో బహుళంగా దేశీత్వం మూర్తీభవింప జేసిన ఈ జాతీయ కవికి ఆంధ్రజాతి ఋణపడి వున్నది. వీరి గ్రంథాలన్నిటిని తిరిగి ముద్రింపజేసి వారి ఆశయాలకు ప్రచారం కల్పించడం ఆంధ్రుల విధి. తెలుగు పిల్లల ఉల్లములు వల్లవింప కమ్మని కావ్యములల్లి బాల వాఙ్మయమునకు తీరు తీయములు సమకూర్చి నూతన శోభను కల్గించిన ఆ పవిత్రమూర్తి విచ్చునది. ఇది అర్థ మనుసరించి తాత్త్విక దృష్టితో స్వామి చేసిన భావన.

'హృదయేశ్వరి' కేవల తాత్త్వికమైనదో నవ్యకావ్యమై, సామాన్య పాఠకుడు ఆర్థించు సద్యః పరపృత్తి పర్యంత ప్రయోజనము కల సుఖ ధర్మమును నిర్వర్తించుటకు—అతడు ఆశించిన వ్యవధి చాలదు. ఇది ఈ యుగమున చాలమంది పాఠకుల స్థితి. కావుననే ఆధివాస్తవిక కవితాసంప్రదాయము ననుసరించి స్వామి మానవ జీవితాంతస్సంఘర్షణకు "విరహవీచి" మొలకొనికృతి నమాప్తి పర్యంతము - అనుభూతి సర్వస్వమును సమన్వయించి "విభ్రమ" మంతయు ఒక్కమారుగా వ్యాఖ్య చేసెను. ఈ విషయమును ముందే సూచించితిని. ఆ వ్యాఖ్య అపూర్వమగు కవితా ధర్మ మవలంబించినది. అన్వయ ముఖముగా చెప్పిన టీకా సదృశముకాదు. అట్లయినచో అందు కవిత్వ ప్రసక్తికే తావులేదు. ఇది యంతయు కవి అంతర్మథనమునకు కవితావరమైన వ్యాఖ్య. జీవితము నందిదొక అమూల్యమగు సంస్కారము కవి బ్రతుకు చున్న బాహ్యాప్రపంచమునకు, జీవించుచున్న అంతఃప్రపంచమునకును నడుమ నున్న పంతెన. స్వామి సమన్వయవాది. ఆయన దృశ్యమునుంచి అదృశ్యము, మిథ్యనుంచి సత్యం, భౌతికమునుంచి దివ్యత్వమును సమన్వయించు సుదర్శనుడు. అంత స్పంఘర్షణమ లన్నిటిని ప్రకృతితోను, జీవితముతోను, అవిన్నముగా ఫలింపజేసి, ఆధ్యాత్మిక ప్రయోగములకు ఆధార భూమి కనిర్మించును. కావుననే అమృతమయమై భావనలో సాక్షాత్కరించి, "విభ్రమ మ" గొల్పిన హృదయేశ్వరీ తత్త్వము నెగ్గెత్తి చాటుటకై విలిచి, వాస్తవిక జగత్తులోని ఉత్కృష్ట స్వరూపమును అలంబముగా కల్పించి "విరహవీచి"లో స్వానుభూత పూర్వ దివ్య సరూప సాక్షాత్కారమును వ్యాఖ్యానించును. ఈ "విరహవీచి" ప్రథమావస్థలో చెప్పబడిన స్వాంతఃకరణ శైథిల్యము—కవికి విభ్రమములోనే కదచిపోయినది ఇదియంతయు పాఠకునికిని, తనకును గల అంతరమును తొలగించి రసాభిముఖుని చేసి—తనలో లీనము చేసికొనుటకు స్వామి అవలంబించిన ఉత్కృష్ట నవ్యకావ్య రచనా శిల్పమందలి చాతురి.

కావుననే "హృదయేశ్వరి" కృతి ఎంత తాత్త్వికమో, అంత యాథార్థ్య ప్రతిపాదకము-అందు స్వామి దృష్టి ఎంత ఆర్షదర్శనము విలసితమో అంత నవీన సృష్టి-స్వామి భావన వైశదృమ ఎంత గుణ బహుళమో అంత సంక్షిప్తము. అది యంతయు రచనా రామణీయక పమాలోచనమున స్పష్టపడును.

శ్రీ శివశంకర సాహిత్య సమాలోచనం

"హృదయేశ్వరి"

శ్రీ వంగల పార్థసారథి ఆచార్య

శ్రీ శివశంకర స్వామి నవ్య సాహితీ తపస్వి అనే కానుభూతులకు సంఘర్షణ స్థానమైన జీవితమునకు స్వేచ్ఛ, శాంతి ప్రసాదించు కవితా సాధనలో భావము నందిన మనిషి స్వామి కావ్య భూమికలను పరిబద్ధమైన భారతీయ దృష్టితో చూచునలాలిత్య, సౌకర్య, మార్దవ గుణములతో భావములను నిండును. అవి ఆ ప్రయత్నమునగానే ఆ స్థితిలో ఒదిగిపోవును. ప్రాచీన కవులనుంచి పుణికి పుచ్చుకొనిన ఉక్తివైదగ్ధ్యమునకు సారవ్యమును సర్వ జనాస్వాద్యముగా అలంకరించి వక్తవ్యమును హృద్యతరంచేయును నవీనముగా చెప్పును.స్వామి వేసిన మార్గము ఎందరో యువకవులు క్రమరహితముగా సాగిపోదగినంత విశాలమైనది. స్వామి బహుభాషా వేత్తృత. ప్రాచ్య, పాశ్చాత్యభాషా విజ్ఞాన సమన్వయము, వీనివి మించిన జాతీయతా పరణియు ఇందులకు కారణము. రవీంద్రునివలె స్వామి 'షెల్లీ' 'కీట్సు', 'బైరన్' 'వర్డ్స్‌వర్తు' మున్నగు పాశ్చాత్య మహాకవుల కవితారీతులలో హృదయదఘ్నముగా నిలిచి. ఆత్మ సమన్వయము చేసికొనిన కవి. ఈ విషయము ఆ యా సందర్భములందు తులనాత్మక పరిశీలనమందు యథోచితంగా నిరూపింపబడును.

స్వామికి వారిని అవగాహన చేసికొనువరకే కావి, పాశ్చాత్య కవుల ననుసరించు టన్నది కావ్య నిర్మితిలో లేదు. నవీన కవులలో పాశ్చాత్యకవి ప్రభావ ప్రవాహములో కొట్టుకొనిపోని కవులు లెక్కకు తక్కువ. సమన్వయ శక్తియో, స్వశక్తియో కొరవడుటచే తుచ్ఛస్థితి తటస్థించును. స్వామి సమన్వయ శక్తి ఎంత ఉన్నతమో, స్వశక్తి అంతకు మించినది. "హృదయేశ్వరి" భారత జాతీయతా ధర్మమునకు ముద్రవేయును. ఇది నవ్యసాహిత్యమునకుగల పరమోత్కృష్ట లక్షణములలో ఒకటి.

ప్రథమోచ్ఛ్వాసమగు "విభ్రమము" కవి అగాధ హృదయమును దుగ్ధసాగరమువేసి. భావనా వైవిధ్యముచే మథించి వేసినది. ఆ వైవిధ్యము ఉల్లోల కల్లోలములై పరస్పర సంఘర్షణ మొనర్చినది. అమృతార్థమై మథించుటలో "కాలకూటోగ్ర విషము" ఉద్గమించినది దానిని "దిగిగబట్టి కంఠకుహరమ్మునందు శంకరుని భాతి" నిల్పినారు శ్రీ శివశంకరస్వామి. నిరాన్వయ సుధానుభూతికొఱకు నిరీక్షించుచు." అంతరాయమై ఉద్గమించిన కాలకూటమును కంఠబిలమున నిలుపుకొనిన శివతత్త్వమే స్వామి కవితా తత్త్వము. ఆయన ప్రాపంచిక శ్లేషమును మ్రింగుము. సత్యము, సుందరము, శివము, బహిర్ముఖ దుర్లభము అగు అమృత స్వరూపమును "హృదయేశ్వర" లో అంతర్ముఖ సుగోచరము చేసికొని తన తత్త్వమును లోకమునకు చాటును. ఇట్టి తాత్త్విక కవిత నవ్యకావ్య శిల్పమున కొక వినూతన చేతన ప్రసాదించును, ఈ భవ్య ప్రయత్నమొక నిరంతర శ్వాస పద్ధతియై ఆత్మోన్మథన వేదనా వీచులకు ఉప్పొంగించి కవి జీవితపు గట్లారయునట్లు చేసినది. దీని పఠితాంశముగా ద్వితీయ యోచ్ఛ్వాసమంతయు 'విరహవీచి' యైనది...ఈ తాత్త్విక దృష్టి ఉత్తమ భారతీయ కవికి సహజము. నవ్య సాహిత్యము దీనివలన మతీత శోభ కరమై-"హృదయేశ్వరి" కృతిని శాశ్వతము చేసినది. ఇది ముందు ముందింకను చర్చింపదగిన విషయము..

శిక్షాదాది నిర్ణయములలో స్వామి అనన్యదృశత వెనుకనే చర్చింపబడినది. "విభ్రమము" "విరహవీచి" మున్నగు కావ్య భాగములను ఏకదేశకమగు దృష్టితో అన్వయించుకొనవచో — కవి భావన యందలి సాంపూర్ణ్యము హృదయమునకు తాకదు, కావ్య మెంతో ఉత్తమమైనదే కావచ్చును. పాఠకునకొక విలక్షణమైన దృష్టియే ఉండవచ్చును. కవి దృక్పథము వేరు, పాఠకుని దృక్పథము వేరు కాదాదు. సామాన్యముగా దినదినము చూచునవి, సాహితీ శిల్ప ప్రసంగ దూరములైనవి ఈ శ్లేషమునకు గురికావు ఇది నవ్యసాహితీ శిఖరోన్నత్య దిదృక్షకు సంబంధించిన వ్యక్త వ్యాఖ్యమను.

"హృదయేశ్వరీ" కృతి యందలి తక్కిన భాగములు విభ్రమము వందు ఉన్నవించిన భావనా సంక్షేపమునకు వ్యాఖ్యానములు, ఆ యాక్షికా నిర్ణయ విధానమునే ఆ యంశమును స్వామి స్ఫురింప జేసెను. 'విభ్రమ' మొక విశేష పంచలనము. ఇది క్రమశోభి వృద్ధిగల సాధనానుభూతులను సమాగమాభిముఖ మొనరించిన సూచన గలది. భావ్య దృష్టికి విభ్రమము త్రీశృంగార చేష్టావిశేషం. ఇది విభావరీ స్థితియందుగల హృదయ ప్రకృతిని జ్యోత్స్నామయము చేయగల అనంత కల్యాణ గుణ సంభావనా నిరంతర సమృద్ధి గల అపాకృత సౌందర్య తత్త్వమునకు స్వామి చేసిన కవితా సంకేతము వీనియందలి దళలు వెనుకటి వ్యాసమున చర్చింపబడినవి. దివ్య సౌందర్య సాక్షాత్కారము 'విభ్రమము'లో పూర్వమే ఉద్ఘోషితమైనది. ఇట్లు కృతియంతయును రెండు దృష్టులతో సమన్వయించి చూడవలెను. ఇందలి సాహితీ శిల్పవైలక్షణ్య మిట్టిది. ఇది వ్యాసాంతమున విపులముగా చర్చింపబడినది. ఇట్లేల చూడవలెను?

కవిది తాత్త్వికమైన అంతర్దృష్టి. అది ఉత్తమ కావ్యకర్తకు సహజము. పాఠకునిది ప్రాయికముగా బాహ్యదృష్టి. విశేషదృష్టి సంపన్నులకిని రెండును ఉండియు, బాహ్యదృష్టి పరిశీలనము అంతర్దృష్టితో విలీనమై-కివిలె తాదాత్మ్యమును పొందు స్థితి యుండును. వారెందరున్నప్పటికి? కవి దృష్టి సమన్వయించి చూడనిచో కావ్య భాగములు కొన్నిపట్ల అనపేక్షిత విస్తృతములుగా తోచును. కావ్యము చాల సామాన్యమనివిపించును. కాని నవ్య పారదర్శ్య కవి అట్లు కాదు. కవి మహాశిల్పి యైనచో విభిన్న దృక్కోణముల నుండి కావ్యకృతిని మలచును. ప్రకృత కృతి పరామర్శ కూడ అట్టిదే.

ఇది ఒక అపూర్వమగు సమన్వయ శక్తి యగుటచే- ఈ చర్చలేని నవ్యకావ్య పరిశీలనము అసమగ్రమే యగును.

ప్రకృత మనుసరింతును. 'విభ్రమము' ఆత్మవిదారము. ఆత్మావలోకన మవలెను. అమృతత్త్వమంతయు తాత్త్విక దృష్టి గోచరమగు రూపభావన చేయబడినది. అది పరమ పరిశుద్ధము

"క్షామధారణివై తతుష్పథము వెంట"
"ధవళ కౌశేయ పరిధాన ధారిణి!...."

ఈ క్షామ, ధవళ పదములు పరిశుద్ధతాసూచకములు. ఇది అర్షమగు దృష్టి. ఆమె వాగ్దేవియో, లక్ష్మియో యగును. మానవికాదు. ఆ దివ్యదర్శన మెంతవానికైనను విభ్రాంతి విచ్చునది. ఇది అర్థ మనుసరించి తాత్త్విక దృష్టితో స్వామి చేసిన భావన.

'హృదయేశ్వరి' కేవల తాత్త్వికమైనదో నవ్యకావ్యమై, సామాన్య పాఠకుడు ఆర్థించు సద్యః పరపృత్తి పర్యంత ప్రయోజనము కల సుఖ ధర్మమును నిర్వర్తించుటకు—అతడు ఆశించిన వ్యవధి చాలదు. ఇది ఈ యుగమున చాలమంది పాఠకుల స్థితి. కావుననే ఆధివాస్తవిక కవితాసంప్రదాయము ననుసరించి స్వామి మానవ జీవితాంతస్సంఘర్షణకు "విరహవీచి" మొలకొనికృతి నమాప్తి పర్యంతము - అనుభూతి సర్వస్వమును సమన్వయించి "విభ్రమ" మంతయు ఒక్కమారుగా వ్యాఖ్య చేసెను. ఈ విషయమును ముందే సూచించితిని. ఆ వ్యాఖ్య అపూర్వమగు కవితా ధర్మ మవలంబించినది. అన్వయ ముఖముగా చెప్పిన టీకా సదృశముకాదు. అట్లయినచో అందు కవిత్వ ప్రసక్తికే తావులేదు. ఇది యంతయు కవి అంతర్మథనమునకు కవితావరమైన వ్యాఖ్య. జీవితము నందిదొక అమూల్యమగు సంస్కారము కవి బ్రతుకు చున్న బాహ్యప్రపంచమునకు, జీవించుచున్న అంతఃప్రపంచమునకును నడుమ నున్న పంతెన. స్వామి సమన్వయవాది. ఆయన దృశ్యమునుంచి అదృశ్యము, మిథ్యనుంచి సత్యం, భౌతికమునుంచి దివ్యత్వమును సమన్వయించు సుదర్శనుడు. అంత స్పంఘర్షణమ లన్నిటిని ప్రకృతితోను, జీవితముతోను, అవిన్నముగా ఫలింపజేసి, ఆధ్యాత్మిక ప్రయోగములకు ఆధార భూమి కనిర్మించును. కావుననే అమృతమయమై భావనలో సాక్షాత్కరించి, "విభ్రమ మ" గొల్పిన హృదయేశ్వరీ తత్త్వము నెగ్గెత్తి చాటుటకై విలిచి, వాస్తవిక జగత్తులోని ఉత్కృష్ట స్వరూపమును అలంబముగా కల్పించి "విరహవీచి"లో స్వానుభూత పూర్వ దివ్య సరూప సాక్షాత్కారమును వ్యాఖ్యానించును. ఈ "విరహవీచి" ప్రథమావస్థలో చెప్పబడిన స్వాంతఃకరణ శైథిల్యము—కవికి విభ్రమములోనే కదచిపోయినది ఇదియంతయు పాఠకునికిని, తనకును గల అంతరమును తొలగించి రసాభిముఖుని చేసి—తనలో లీనము చేసికొనుటకు స్వామి అవలంబించిన ఉత్కృష్ట నవ్యకావ్య రచనా శిల్పమందలి చాతురి.

కావుననే "హృదయేశ్వరి" కృతి ఎంత తాత్త్వికమో, అంత యాథార్థ్య ప్రతిపాదకము-అందు స్వామి దృష్టి ఎంత ఆర్షదర్శనము విలసితమో అంత నవీన సృష్టి-స్వామి భావన వైశదృమ ఎంత గుణ బహుళమో అంత సంక్షిప్తము. అది యంతయు రచనా రామణీయక పమాలోచనమున స్పష్టపడును.

[6 వ కాలం తరువాయి]

'రామ చరిత మానస్‌కీ టీకా' 'తులసీదాస్ బొర్ ఉన్‌కీ కవితా' 'మార్వాడ్‌కే మనోహర్ గీత్' 'సుదామా చరిత్' 'పార్వతీ మంగల్' 'ఘూఘ్ బొర్ భర్తరీ' 'శివ బావనీ' 'గుప్ చుప్ కహానియాఁ' 'మోహన్ మాలా' 'బతావో తోఁ జానే' 'బానర్ సంగీత్' 'హంసూకీ హిమ్మత్' 'నేతాబుయోవల్'. 'బుద్ధి వినోద్' 'మోతీ చూర్ కెఁద్దూ' 'అశోక్' 'చంద్రగుప్త్' 'మహాత్మా బుద్ధ్' 'అల్హా' 'హిందీ ప్రయోగ్' 'హిందీ పత్ శిక్షక్' 'గాంధీ కే ఫూర్'.

స్వర్గీయ త్రిపాఠీజీ ప్రాచీన కావ్యరచనా సంప్రదాయాలకు, ఆధునిక భావధారకు వారధి.అందుకే అతని రచనలలో కావ్యాత్మ ప్రస్ఫుటమై నూతన ధ్వని విశేషాలతో లలితంగా హిందీ సాహిత్య జగత్తును మేల్కొల్పింది. బహుముఖ శేముషీ ధురంధరుడైన త్రిపాఠీ కీర్తిచంద్రికలు నేటికీ సాహిత్యలోకాన్ని పునీతం చేస్తున్నాయి.



ఇండియాలోని న్యూజిలెండ్ హైకమిషనర్ శ్రీ ఫెడరిక్ హెన్సీ థాంప్సన్-డి మాల్‌మాంధే ఈ నెల 22 వ తేదీన ప్రధాని నెహ్రూను కలసుకొన్నప్పటి చిత్రం.

హిందీ పండిత కవి

రామ్‌నరేశ్ త్రిపాఠి

"ఖడీ బోలీ' (వ్యావహారిక) హిందీ భాషా కవులలో రామ్‌నరేశ్ త్రిపాఠీ అగ్రశ్రేణికెందినవారు. ఆయన భాష ఎంతో సరళంగా వుంటుంది. "మిలన్" "స్వప్న్" "పథిక్" అను మూడు ఖండ కావ్యాలను రచించారు. ఇవి దేశభక్తి ప్రేరణవల్ల వ్రాసినవి. జీవితంలోని అనేక క్షేత్రాలలో దేశభక్తి ప్రస్ఫుటిత మౌతుంది. కర్మ క్షేత్ర ప్రేమక్షేత్రాలలో కూడా దేశభక్తికి రసాత్మక రూపం త్రిపాఠీజీవల్లనే ప్రాప్తించినదనడంలో సందేహ మేమీలేదు.

భారత దేశంలోని అన్ని ప్రాంతాలలో ఈయన సంచారం చేశారు. అందుచేత ఈయన ప్రకృతి వర్ణనలలో ఆయా స్థలాల వర్ణనలు అనుకోకుండా వచ్చిపడినవి. "పథిక్"లో దక్షిణ భారతదేశంలోని రమ్య దృశ్యాల వర్ణన వుంది. ఇదేవిధంగా "స్వప్న్"లో కాశ్మీర్ సుందర దృశ్యాలు మన కగుపిస్తాయి.

ఉత్తర ప్రదేశ్‌లోని జౌన్‌పూర్ జిల్లాలో 1889 వ సంవత్సరంలో ఈయన జన్మించారు. ఆర్థిక స్థితి బాగా లేకపోవడంతో స్కూలు చదువు ఎక్కువగా సాగలేదు. కాని స్వయం కృషి వల్ల సంస్కృతం, ఉర్దూ, ఆంగ్ల భాషలలో మంచి పాండిత్యాన్ని సంపాదించారు. బెంగాలీ, గుజరాత్ మొదలైన ప్రదేశాలలో వివసించడంవల్ల ఆయా భాషలు పరిచితమైనాయి.

ఆయన ముక్తక రచనలన్నీ "మానసీ"లో సంగ్రహమై వున్నాయి. ఈయన మధురకవే కాకుండా గద్య రచనలో కూడా అందెవేసిన చేయి. కథలు. నాటకాలు, నవలలు, వివర్శలు, జీవిత చరిత్రలు క్రువ్వు తిప్పలుగా వ్రాశారాయన. "కవితా కౌముది" నాలుగు భాగాలకు సంపాదకత్వం వహించి కీర్తిని గడించారు. ఈ నాలుగు భాగాలలో క్రమంగా సంస్కృతం, ఉర్దూలలోని ఉత్కృష్టమైన పద్యాలను, లోకప్రియమైన గీతాలనుతీసి అపూర్వ సంకలనాన్ని చేశారు. ఆయన చిన్నా పెద్దా పుస్తకాల సంఖ్య ఎనభైకి మించి వున్నాయి.

'ప్రేమ్' అనే కావ్యంలో కవి ఏమంటున్నాడో చూడండి-

"పరిమళ హీన పుష్పగుళ్ళంలా
కాంతిలేని శశిబింబంలా
ప్రేమలేని జీవితం వృథా!
ప్రేమ స్వర్గం! స్వర్గమే ప్రేమ!!
ప్రేమే ఈశ్వరుని ప్రతిబింబం
ప్రేమ వ్యథలోని పెల్లుబికే
మధురానందానుభూతుల్ని
అనుభవించే మానవునికిన్నా
ఈ విశ్వంలో
సౌఖ్యవంతుడెవ డున్నాడు?"

'స్వప్న్' అనే ఖండకావ్యం చూద్దాం: తన ప్రియురాలి ప్రేమను పొందే నిమిత్తం 'పనల్' అనే నుండరుడు జీవితంలో సంఘర్షస్థలో యిరుక్కుంటాడు. ప్రకృతి శోభలో సంధ్యా సుందరి సమక్షంలో మంద మలయ మారుతాల మధ్యలో తన ప్రేయసితో మధుర గానాలను ఆలాపించాలని ఒకప్రక్క వాంఛిస్తున్నాడు. సంఘంలో కూడుగుడ్డా లేక అల్లాడే అనేక జీవాల ఆక్రందనలు వినబడడంతో సమాజోద్ధారణకు నడుము కట్టాలని మరొకప్రక్క కోరుతున్నాడు. ఈ రెండు రకాల పర్యవ చాలా పరకు సాగుతుంది. తిరిగి ఆ యువకుడి మదిలో ఈ విశ్వం గురించి. జీవితం గురించి గంభీరమైన జిజ్ఞాసలు మొలక లెత్తుతాయి. ఈ సృష్టి అంతిమ లక్ష్యం ఏమిటి? మనకు ఈ జీవితం ఎందుకు యివ్వబడింది? ఈ ప్రశ్నలు, సందేహాలు తన మనస్సును కలచివేస్తాయి.

అప్పుడప్పుడిలా అనుకొంటుంటాడు—"అంతులేని కల్పనా ప్రవాహంలో
నీ వాసరాలూ
మోహానికి బందీకుదనై
కొట్టుకు పోతున్నాను
ఏ తీరానికీ చేరలేను
రేయింబవళ్ళ బిందువుల ద్వారా
తనూ ఘటంలో నిండిన యౌవనజలం
నిరంతరం సాగిపోతోంది.
ఆపలేను ఒక క్షణంకూడా."

ప్రియురాలి ఆకర్షణను అనుభవిస్తూ "నే నెందుకు అమెను అన్వేషించడానికి వెళ్ళకూడ"దని అనుకొంటుంటాడు.

రాత్రింబవళ్ళు యిటువంటి ఆలోచనలతో సతమతమయ్యే అతనికి సుమనా (తన పత్ని) కర్మ మార్గంపై ఉరుదేశ మిస్తుంది.

"సేవలోనే ఉంది మహత్వం
కాని ధనసంపత్తిలో కాదు
ప్రకాశానికే గౌరవం కాని
ఉన్నతిలోనున్న దినకరుడికి కాదు.
జీవిత సుఖాలను
మదిలోని అగణిత
భావ తరంగాలలో
పోగొట్టు కొంటున్నావు"

తర్వాత దేశం మీద శత్రువులు దండెత్తసాగారు. రిపు సేనను రూపుమాపడానికి నృపతి ఆశక్తుడై ప్రజల సహాయాన్ని అర్థిస్తాడు. దేశంలోనియుపకర క్తంపొంగిపొర్లింది. వీరమాతలు, వీర పత్నులు స్వదేశ రక్షణ కోసం కంకణం కట్టారు, వసంతుడు ఇంట్లో పడివుండడం చూచి అతని భార్య 'సుమనా' లజ్జితురాలవుతుంది. దేశానికి వచ్చే ఈ సంకట సమయంలో శస్త్రాలను గ్రహించమని సుమనా చెబుతుంది. భార్యపై నున్న ప్రేమానురాగాల వల్ల రణరంగానికి బయలుదేరదు, తన భర్త కర్తవ్యపథానికి తానే అడ్డనీ"సుమనా"తలుస్తుంది.ఆబయకు సుమనా ఎవరికి తెలియకుండా భర్త గృహం నుంచి వెళ్ళిపోతుంది. ఆమె పురుషవేషంలో వుండి ధైర్యసాహసాలతో పోరాడుతుంది. ఆమె పరాక్రమంవల్ల శత్రువులు చెల్లాచెదరౌతారు.

ఆక్కడ వసంతుడు ప్రేయసీ వియోగములో ప్రకృతి మైదానాలమీద వేదనామయ ప్రేమగీతాలను ఆలాపిస్తూ భ్రమిస్తుంటాడు. కాని ఆ సమయానికే సుమనా ప్రేమక్షేత్రం నుంచి దూరమైపోతుంది.

కవి అతన్ని ఇలా వర్ణిస్తాడు:

"భూర్జ పత్రాలమీద
విరహంలో వ్యథతో వేదనతో
అసంఖ్యాక ప్రేమ లేఖలను వ్రాసి వ్రాసి
కొండలపై, పథాలమీద
నదీ కూలాల మీద
అతడు పడవేశాడు.
"సుమనా"కు దూరమయ్యాడు
విరహంలోని బొరికేక కూడా
ఆమె దగ్గరకు చేరలేదు కనీసం."

ఆబయకు వసంతుడనే యువకుడు (పురుష వేషంలో నున్న సుమనా) తన ప్రవంద వధ్రాక్రమం వల్ల జయాన్ని పొందినందుకు నాయకు డౌతాడు. "దేశాన్ని రక్షించే వాడే రాజు" అని నృపతి అని ఆతడికి రాజ్యాన్

వర్కింగ్ కమిటీకి శ్రీ సంజీవరెడ్డి సంజాయిషీ

కౌన్సిల్‌లో చేసిన ప్రసంగానికి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27— ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి డిశెంబర్ నెలలో శాసన మండలిలో చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ కోరిన సంజాయిషీని పంపిస్తూ తన ఉపన్యాసంలోని కొన్ని భాగాల విషయంలో ఆయన విచారాన్ని వ్యక్తం చేసినట్టు తెలియవచ్చింది.

శ్రీ సంజీవరెడ్డి శాసన మండలిలో చేసిన ప్రసంగంలో ఢిల్లీ వాతావరణం తనకు సరిపోలేదన్న విషయం పాఠకులకు విదితమే. ఏ పరిస్థితులలో తాను ఈ ప్రసంగాన్ని చేయవలసి వచ్చిందో ఆయన తన లేఖలో వివరించారట.

కమ్యూనిస్టు నాయకులు తనను కవ్వించి మాట్లాడగా ఉద్రేకంతో తాను ఈ ప్రసంగాన్ని చేశానని, ఢిల్లీలోని నాయకులను నిరసించడం తన ఉద్దేశం ఎంతమాత్రం కాదని ఆయన పేర్కొన్నారట.

తన ప్రసంగం విషయంలో ఏదైనా దురభిప్రాయంకలిగినట్టయితే దానికి విచారం తెలుపుతున్నానని కూడా ఆయన వ్రాసినట్టు తెలుస్తున్నది.

చైనాపై విమర్శలు

"పీపుల్స్ డెయిలీ" పునర్ముద్రణ

పెకింగ్, మార్చి 27— చైనా కమ్యూనిస్టు పార్టీపై ఇతర దేశాల కమ్యూనిస్టు పార్టీలు చేసిన విమర్శలను 'పీపుల్స్ డెయిలీ'-పునర్ముద్రిస్తున్నదని నవచైనా వార్తా సంస్థ మొన్న ఇక్కడ తెలియ జేసింది.

విన్న వర్గీకరించబడిన వానిలో కెనడా, ఆస్ట్రేలియా, ఇటలీ, మెక్సికో దేశాల కమ్యూనిస్టు పార్టీలు చేసినవి విమర్శలు వున్నవని తెలిపింది

కెనడా పార్టీ జాతీయ కమిటీ చేసిన తీర్మానాన్ని పత్రికలో లేఖగా వర్గీకరించడానికి పంపారు. ఆస్ట్రేలియా పార్టీ కార్యదర్శి వ్రాసిన వాటిని ఆస్ట్రేలియా కమ్యూనిస్టు పార్టీ పత్రిక వర్గీకరించింది ఈ వర్గీకరణలను పీపుల్స్ డెయిలీ పునర్ముద్రించింది

చిలీ కమ్యూనిస్టు పార్టీ ప్రచురిస్తున్న "ఎల్‌సిగ్లో" జనవరి 8 వ తేదీ పత్రికలో ప్రచురించిన వ్యాసాలను పీపుల్స్ డెయిలీ తిరిగి ముద్రించింది

మెక్సికన్ పార్టీ పొలిట్ బ్యూరో నాయకుడు హంగేరియన్ పార్టీ ఎనిమిదవ మహాసభలో చేసిన ప్రసంగాన్ని పునర్ముద్రించింది

హైస్కూల్ విద్యార్థులకు రైఫిల్ శిక్షణ

పరిశీలనలో కలదని జె. కె. భాన్‌స్లే వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి— 27 జాతీయ క్రమశిక్షణ పథకాన్ని దేశంలోని పాఠశాలలో విరృంధంగా ప్రవేశ పెడుతున్నారని, ఈ పథకంక్రింద 1.25 కోట్లమందికి శిక్షణ ఇస్తారని ఆ పథకం డైరెక్టర్ జనరల్ శ్రీ జె. కె. భాన్‌స్లే అన్నారు.

ఆయన నిన్న ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఈ పథకం అమలుకు కావలసిన శిక్షకులను సమకూర్చడం ఒక సమస్య అని తెలియజేశారు.

వ్యాయామ శిక్షకులు తమ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించే నిమిత్తం మూడు మాసాలపాటు పునశ్చరణ తరగతులు ప్రారంభింపగలమని ఆయన చెప్పారు.

అత్యయిక పరిస్థితి దృష్ట్యా పాఠశాలలో 15-16 సంవత్సరాల మధ్య వున్న విద్యార్థులకు రైఫిల్ శిక్షణ ప్రవేశ పెట్టాలని జాతీయ క్రమశిక్షణ పథకం వారు పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు.

రక్షణ సామగ్రి

తయారీకి 444 కంపెనీలకు ఆర్డర్లు

న్యూఢిల్లీ, మార్చి 27—రక్షణ సామగ్రి నిమిత్తం గత ఏడాది డిసెంబరులో 444 కంపెనీలకు ఆర్డర్లు ఇచ్చినట్టు రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖ మంత్రి శ్రీ కె రఘురామయ్య మొన్న లోకసభలో తెలియజేశారు.

ఇదిగాక, ఆర్డినెన్సు ఫ్యాక్టరీలపై డైరెక్టర్ జనరల్ కూడా ప్రైవేట్ రంగంలోని 120 సంస్థలకు రక్షణ సామగ్రి నిమిత్తం ఆర్డర్లు ఇచ్చి వున్నారని ఆయన తెలిపారు

మద్రాసు రాష్ట్రంలో 1963-64 వ సంవత్సరం నుంచి సెకండరీ విద్యలో కొత్త పద్ధతి అమలులోకి రానున్నదని విద్యామంత్రి శ్రీ భక్తవత్సలం మార్చి 25 వ తేదీన అసెంబ్లీకి సమర్పించిన ఒక వివరణ పత్రం తెల్పుతున్నది.

వృద్ధాప్య భృతి నిబంధనల సడలింపు

అసెంబ్లీలో ఆర్థిక మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

వృద్ధాప్యభృతి మంజూరుకు సంబంధించిన నిబంధనలను చాలా వరకు సడలించడం జరిగిందని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న అసెంబ్లీలో ప్రకటించారు.

పెన్షనర్లకు కూడా ఈ సౌకర్యం వర్తింప జేయడానికి వీలుగా నిబంధనలను సవరించే విషయం ఆలోచించబడుతున్నదని ఆయన చెప్పారు.

శ్రీ బాలకృష్ణయ్య ప్రశ్నకు ఆర్థిక మంత్రి జవాబు చెబుతూ వృద్ధాప్య భృతి పథకాన్ని ఎప్పుడో మంజూరు చేయడం జరిగినా, అది 1962 మార్చి 1 వ తేదీ నుంచి అమలులోకి వచ్చిందని ఆయన చెప్పారు. దాని ప్రయోజనాలను గురించి చాలా మందికి తెలియలేదని ఆయన అన్నారు.

వృద్ధాప్యభృతివల్ల కలిగే ప్రయోజనాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలుపుతూ వుండాలని తహసిల్దార్లకు, తదితర ప్రభుత్వాధికారులకు ఆదేశాలు పంపినట్టు మంత్రి చెప్పారు.

హైదరాబాద్ ఔషధాల ఫ్యాక్టరీ

హైదరాబాద్‌లో నిర్మిస్తున్న కృత్రిమ ఔషధాల ఫ్యాక్టరీకి ఎనిమిది వందల ఎకరాల భూమిని తీసుకున్నట్టు శ్రీ వేమయ్య ప్రశ్నకు జవాబుగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి తెలిపారు.

ఈ స్థలంలో 260 ఎకరాలు కార్మికులు, ఉద్యోగుల నివాసానికని ఆయన వివరించారు.

ఆ ఫ్యాక్టరీకి సంబంధించిన ఇతర పరిశ్రమలకు స్థలాన్ని తీసుకునే వ్యక్తి లేదని ఆయన చెప్పారు.

భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి సంబంధించిన ఇతర పరిశ్రమల స్థాపనకు పట్టణానికు వద్ద మరొక పారిశ్రామిక వాటిక నెలకొల్పబడుతున్నదని ఆయన చెప్పారు.

అధిక లాభాలపై పన్ను ప్రతిపాదన

కేంద్రానికి అఖిల భారత ముద్రాపకుల మహాసభ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 27 — అఖిల భారత ముద్రాపకుల మహాసభ మొన్న ఇక్కడ జరిపిన సదస్సులో వార్షిక సమావేశంలో అధిక లాభాలపై పన్నుకు మారుగా, కార్పొరేషన్ పన్ను హెచ్చింపు వంటి చర్యలు తీసుకోవచ్చునని సూచించింది.

ఈ మహాసభ ఒక తీర్మానంలో దేశ రక్షణ అవసరాలకై అన్ని స్థాయిలలో పన్నుల హెచ్చింపు తప్పక అవసరమని, అయితే అధిక లాభాపై పన్ను ప్రతిపాదన పరిశ్రమల పురోభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని తెలియ జేసింది.

వివిధ దేశాలతో కుదుర్చుకొన్న వాణిజ్య ఒప్పందాలలో ముద్రణ యంత్రాలు, దానికి సంబంధించిన యంత్రాలను కూడా చేర్చాలని ప్రభుత్వానికి ఈ మహాసభ విజ్ఞప్తి చేసింది.

ప్రస్తుత అత్యయిక పరిస్థితి దృష్ట్యా తమకు వప్పగించిన కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసిందిగా ముద్రాపకులను ఈ మహాసభ కోరింది.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ వ్యవహారాలు

ఢిల్లీలో శ్రీ సంజీవయ్యతో శ్రీ గుప్తా చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 27—ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి గుప్తా మొన్న ఇక్కడ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. సంజీవయ్యను రెండవసారిగా కలుసుకొని ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేటర్ పార్టీలో 14 మంది ప్రతిపక్ష సభ్యుల చేరిక గురించి, ప్రదేశ్ కాంగ్రెసు కమిటి అధ్యక్ష పదవి నుంచి శ్రీ ఏ. పి. జైన్ రాజీనామా చేయడం గురించి వివరించారు.

ఈ వ్యవహారాలను ఏప్రిల్ అయిదవ తేదీన జరగనున్న సమావేశంలో కాంగ్రెసు వర్కింగ్ కమిటీ పరిశీలిస్తుంది.

అయితే ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్ష పదవినుంచి చేసిన రాజీనామాను ఉపసంహరించుకోవలసిందిగా శ్రీ జైన్‌ను ఏ. ఐ. సి. సి. ఇప్పటికే కోరుతున్నట్టు తెలుస్తున్నది.

లెజిస్లేటర్ పార్టీలో తిరుగుబాటు కాంగ్రెసువాది శ్రీ జమేదార్ సింగ్‌ను చేర్చుకొన వలసిందిగా సిఫారసు చేయడంలో తాను పొరపాటు చేసినట్టు కాంగ్రెసు అధ్యక్షునికి శ్రీ గుప్తా చెప్పారట.

దీని ఫలితంగా శ్రీ జమేదార్ సింగ్ ప్రవేశంపై చేసిన నిర్ణయాన్ని కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు పునః పరిశీలన జరుపుతుందని భావిస్తున్నారు.

గోవా ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శ్రీ పీటర్ జె. ఫెర్నాండెస్ మార్చి 24 వ తేదీన మాట్లాడుతూ, కేంద్రపాలిత ప్రాంతానికి నిధం చేసిన అభివృద్ధి ప్రణాళికలను పూర్తిగా, అమలు పరచడానికి తాము కృతనిశ్చయులై వున్నట్టు తెలియజేశారు.

ఉపఎన్నికలలో అభ్యర్థులకు స్వేచ్ఛ

ముఖ్యమంత్రులకు కేంద్ర హోంమంత్రి సూచన

న్యూఢిల్లీ, మార్చి 27—దేశంలో జరగనున్న ఉపఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు తట్టుబడ్డంగా ప్రచారం చేసుకొనడానికి స్వేచ్ఛ ఇవ్వాలని కేంద్రప్రభుత్వం వాంఛిస్తున్నట్టు హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మొన్న ఇక్కడ జరిగిన ముఖ్యమంత్రుల యిషాగోష్ఠి సమావేశంలో చెప్పినట్టు తెలియవచ్చింది.

ఈ సమావేశానికి ఆస్సాం, మధ్యప్రదేశ్, మైసూర్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, మద్రాసు ముఖ్య మంత్రులు హాజరైనారు.

యుద్ధ కృషిని భగ్నం చేసే ప్రచారాన్ని మినహా తక్కిన ప్రచారానికి అభ్యర్థులకు, కార్యకర్తలకు స్వేచ్ఛ ఇవ్వాలని కేంద్రం కోరుతున్నదని ఆయన చెప్పారట.

ఉప ఎన్నికలలో పోటీచేసే డిపెన్యూలను విడుదల చేయాలని పార్లమెంట్ సభ్యులు చేసిన సూచనను, ఉప ఎన్నికల కాలంలో అట్టిఅభ్యర్థులనువిడుదలచేయవచ్చునని న్యాయశాఖమంత్రి శ్రీ ఎ. కె. సేన్ చేసిన ప్రకటనను కూడా శ్రీ శాస్త్రి ఈ సందర్భంలో ముఖ్యమంత్రులకు తెలియజేశారట.

ఢిల్లీ సైకిల్ పోటీలలో ఇద్దరి దుర్మరణం

మిలిటరీ ట్రక్కు క్రీడాకారులను ఢీకొన్న ఫలితంగా

న్యూఢిల్లీ, మార్చి 27 — మొన్న జరిగిన 180 కిలో మీటర్ల సైకిల్ పోటీల సందర్భంలో ఒక మిలిటరీ ట్రక్కు సైకిల్స్‌కు ఢీకొనడం మూలంగా పోటీలో పాల్గొంటున్న ప్రకాశ్‌సింగ్ అక్కడి కక్కడే మరణించారు.

ముప్పయి సంవత్సరాల వయసుగల శ్రీ కనియప్పన్ (దక్షిణరైల్వే ఉద్యోగి)కు తీవ్రంగా గాయాలు తగిలాయి. ఆతనిని మిలిటరీ ఆసుపత్రిలో చేర్చారు. అయితే మొన్నటిఉదయం ఆసుపత్రిలోమరణించారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ ఎ. జగన్నాథంకు స్వల్పంగా గాయాలుతగిలాయి. ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేశారు.

సౌండింగ్ రాకెట్ ప్రయోగం

కేరళలో ఈ యేడాదిలో నిర్వహించ గలరట

న్యూఢిల్లీ, మార్చి 27—సౌండింగ్ రాకెట్ ప్రయోగాన్ని కేరళలోని థుంబాలో ఈ యేడాది ద్వితీయ భాగంలో తొలిసారిగా నిర్వహించవచ్చునని మొన్న లోకసభలో కేంద్ర విదేశాంగ వ్యవహారాల ఉప మంత్రి శ్రీ దినేష్‌సింగ్, శ్రీ వి. సి. శుక్లా మరికొంతమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా తెలియజేశారు.

వాతావరణాన్ని విస్తృత ప్రాతిపదికపై పరిశీలించడానికి ఈ రాకెట్ ప్రయోగాలు ఉపయోగ పడగలవని ఆయన అన్నారు.

రాజ్‌షాహి జిల్లాలో మార్చి 28 వ తేదీన నవగామ్‌వద్ద ఒక మూకపై పోలీసులు కాల్పులు జరపగా పెక్కు మందికి గాయాలు తగిలినవని ఢాకా వార్త.



ఇండో-గ్రీక్ వాణిజ్యం ఒప్పందాన్ని 1963 డిసెంబర్ 31 వ తేదీవరకు పొడిగిస్తూ ఉభయ దేశాలవారు వ్రాసుకొన్న పత్రాలను ఇండియాలోని గ్రీసు రాయబారి శ్రీ వార్సామీ, అంతర్జాతీయ వాణిజ్య శాఖ కార్యదర్శి శ్రీ జోషీ పరస్పరం అందజేసుకొన్నప్పటి చిత్రం

"సమైక్యంగా వుంటే, మనలను ప్రపంచంలో ఏ శక్తి నిర్జించలేదు"

—ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 27—

ఇండియా దృఢంగాను, సమైక్యంగాను వున్నంతకాలం దానికి ఈ భువిపై ఏ శక్తి హానిచేయజాలదని ప్రధాని నెహ్రూ మొన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

చిత్ర కళా సంఘం వారు ఏర్పాటు చేసిన ఒక ఉత్సవంలో స్వర్గీయ గణేశ్ విద్యార్థి చిత్ర పటాన్ని ఆవిష్కరిస్తూ దేశం ఒక వైపున బహిశ్శత్రువుల పట్ల జాగరూకతతో మెలుగుతూనే మతతత్వం, భాషావాదం వంటి అంతర్గత శత్రువులతో కూడా పోరాటాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు.

గణేశ్ శంకర్ విద్యార్థి ఏ మహత్తర ఆశయంకోసం తన ప్రాణాలు అర్పించారో దానికోసం కృషిచేయడంద్వారా వారికి ఆయనకు తోహ్ఫా అర్పించాలని ప్రధాని పిలుపునిచ్చారు. హిందూ ముస్లిం సమైక్యంకోసం కృషి చేస్తున్న సందర్భంలో 1931 కాన్పూర్‌లో జరిగిన మత కల్లోలాలలో ఆయన మరణించారు.

జాతీయ అభివృద్ధి పథంలో అనేక చిక్కులు కలవని, అయితే అవి మనలో వున్న పరస్పర కలహాలంత తీవ్రమైనవి కావని ఆయన అన్నారు. మన మధ్య వున్న స్వల్ప విభేదాలను తొలగించుకొన గలిగితే బహిశ్శత్రువు మనకు హాని చేయజాలడని శ్రీ నెహ్రూ ఉద్ఘాటించారు.

ఇండియా భవిష్యత్తుపై తనకు పరిపూర్ణ విశ్వాసం కలదని ఆయన అన్నారు అయితే సమైక్య భారతదేశం ఇప్పటికంటె త్వరిత గతిని అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి దేశంలో జరిగిన అభివృద్ధి అనేక రంగాలలో ప్రశంసనీయంగా వున్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రాచీన భారతీయ సంప్రదాయాలైన సహనం, సమైక్యాలను ఎట్టి పరిస్థితులలోను ప్రజలు కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రసంగిస్తూ గణేశ్ శంకర్ విద్యార్థి విరాడంబరత్వానికి విదర్శనమని కొనియాడారు. గణేశ్‌శంకర్ ఎల్లప్పుడూ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడేవారని, బలహీనులను రక్షించడమే తన కర్తవ్యమని ఆయన భావించేవాడని మంత్రి పేర్కొన్నారు.

కేంద్ర శాస్త్రీయ పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ ప్రసంగిస్తూ గణేశ్ శంకర్ ఆదర్శం రానున్న తరాలవారికి కూడా ఉత్తేజం కలిగిస్తుందని అన్నారు.

పశ్చిమబెంగాల్‌లో ఆచార్య వినోబా భావేకు మరిరెండు గ్రామాలు దానంగా లభించినవి.

సహారాలో ఫ్రాన్సుచే అణ్వాస్త్ర పరీక్ష

ప్రధాని నెహ్రూ ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 27— ఫ్రాన్సు సహారాలో అణ్వస్త్ర ప్రయోగం జరిపినందుకు ప్రధాని నెహ్రూ మొన్న విచారం వెలిబుచ్చారు.

అణ్వస్త్ర పరీక్షలు జరపడానికి సాంకేతికంగా ఫ్రాన్సు హక్కు వుండవచ్చునుకాని ఆ హక్కును వినియోగించుకొనడం దురదృష్టకరమని ఆయన అన్నారు.

అణుశక్తి కాలం బడ్జెట్టు చర్చలపై చర్చకు సమాధాన మిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఆల్జీరియన్ నాయకులతో వారు కుదుర్చుకొన్న ఒప్పందాన్ని పురస్కరించుకొని ఫ్రాన్సు ఈ అణ్వస్త్ర పరీక్ష జరిపిందని తాను భావిస్తున్నానని, సాంకేతికంగా వారికి ఈ హక్కు వున్నప్పటికీ దాన్ని వినియోగించు కొనడం దురదృష్టకరమని ప్రధాని నెహ్రూ అన్నారు.

కృష్ణాజిల్లా కో-ఆపరేటివు మార్కెటింగు సొసైటీ

అధ్యక్షుడుగా శ్రీ వల్లూరు కేశవరావు ఎన్నిక

విజయవాడ, మార్చి— 27 కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటికి మొన్న ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది.

శ్రీ వల్లూరు కేశవరావు అధ్యక్షులు, శ్రీ ఘంటా కృష్ణమూర్తి ఉపాధ్యక్షులు, శ్రీ కోళ్లవల్లి లక్ష్మయ్యనాయుడు కోశాధికారి, శ్రీ దుగ్గిరాల వ్యతనారాయణరావు, శ్రీ మద్దాలి జగన్నాథం కార్య నిర్వాహక వర్గ సభ్యులు

రామనాథపురం జిల్లాలోని శివగంగలో పారిశ్రామిక వాటికను స్థాపించే ప్రతిపాదనను మద్రాసు ప్రభుత్వం మంజూరు చేసింది.

కెనడా నుంచి విమానాల సప్లయి

లోకసభలో రక్షణ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 27— లోకసభలో మొన్న రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ కెనడా ప్రభుత్వం రెండు డకోటా, మరి అయిదు ఇతర రవాణా విమానాలను సరఫరా చేయడానికి అంగీకరించినట్టు తెలియజేశారు.

కిందటి వసంతరుతులో కెనడా ప్రభుత్వం ఆరు డకోటా విమానాలను పంపిందనికూడా ఆయనచెప్పారు.

శ్రీ బిజోరాన్‌సింగ్ ప్రశ్నకు రక్షణ మంత్రి శ్రీ చవాన్ సమాధానమిస్తూ, ఇండియా ప్రభుత్వం కోరినంత మేరకు, లేదా భవిష్యత్తులో కోరనున్న మేరకు గ్రాంటు పద్ధతిపై సైనిక పరికరాలను సరఫరా చేయడానికి కెనడా ప్రభుత్వం సంసిద్ధతను ప్రకటించిందని తెలియజేశారు.

కెనడా నుంచి ఇండియాకు సైనిక పరికరాలను సప్లయి చేయడానికి కాగల ఖర్చులను ఇండియా భరించవలసి వుంటుందని ఆయన అన్నారు.

రాష్ట్రంలో సహకార చక్కెర ఫ్యాక్టరీలు

నాలుగు ఉత్పత్తి ప్రారంభించగా, మరొకటి నిర్మాణంలో వున్నదని ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

రాష్ట్రంలో నాలుగు సహకార చక్కెర ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభించినవని, మరొక ఫ్యాక్టరీ నిర్మాణంలో వున్నదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మొన్న అసెంబ్లీలో వెల్లడించారు.

ద్వితీయ ప్రణాళికలో మొత్తం ఆరు ఫ్యాక్టరీలను నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించిందని ఆయన చెప్పారు.

హిందూపురంలో స్థాపించదలచిన చక్కెర ఫ్యాక్టరీని అక్కడ సహకార సంఘం అవసరమైన వాటా ధనాన్ని సేకరించలేక పోయినందువల్ల నిలిపివేయడం జరిగిందని ఆయన అన్నారు. ఆ సహకార సంఘాన్ని మూసివేయడం జరిగిందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

ప్రభుత్వ యాజమాన్యంలో వున్న నిజామ్ షుగర్ ఫ్యాక్టరీకి 1960-61 లో రు. 71,38,872 లాభం వచ్చిందని ముఖ్యమంత్రి చెప్పారు.

పాఠ్యగ్రంథాల సరఫరా

హైస్కూలులో 9 వ తరగతినుంచి 11వ తరగతి వరకు గణితం, సైన్సు పాఠ్యగ్రంథాలు మినహా మిగిలిన పాఠ్యగ్రంథాలకు సహకారంలోనే సరఫరా చేశామని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు తెలియజేశారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఎట్టి ఫిర్యాదులు లేవని ఆయన అన్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ తరగతులకు పాఠ్య గ్రంథాలు సరఫరా జరగలేదని కృష్ణా జిల్లా పరిషత్తు ఒక తీర్మానం ఆమోదించిందని. ఈ విషయంలో ఇది ఫిర్యాదు కాదా అని ప్రశ్నించారు.

డార్క్ రూమ్ అసిస్టెంట్ కోర్సులను విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రి, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి, హైదరాబాద్ ఉస్మానియా జనరల్ ఆసుపత్రి, సికిందరాబాద్ గాంధీ ఆసుపత్రులలో నిర్వహిస్తున్నామని శ్రీ సత్యనారాయణరాజు ప్రశ్నకు ఆరోగ్య శాఖ మంత్రి తరపున డాక్టర్ లక్ష్మీనరసయ్య సమాధానం మిచ్చారు.

గ్రామీణపరిశ్రమల అభివృద్ధి

అనంతపురం, నల్గొండ, గుంటూరు జిల్లాలలో గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన ఋణములపై ప్రాథమిక దర్యాప్తు ప్రారంభమైనదని, అతి త్వరలో పూర్తికాగలదని ఆశిస్తున్నామని శ్రీ కె. వి. నారాయణ రెడ్డి ప్రశ్నకు డాక్టర్ లక్ష్మీనరసయ్య సమాధానమిచ్చారు.

గ్రామీణాభివృద్ధి పథకాలు వచ్చే ఆర్థిక సంవత్సరం అంటే ఏప్రిల్ 1 వ తేదీ నుంచి అమలులోకి రాగలవని ఆయన చెప్పారు.

హోమియోపతి ధర్మాసుపత్రి

హైదరాబాద్‌లో మంత్రి 28 వ తేదీన ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 27—డాక్టర్ సి. ఎల్. మోదీ హోమియోపతి ధర్మాసుపత్రి భవనాలకు గవర్నర్ శ్రీ ఎన్. ఎం. శ్రీనివాస్ 28 వ తేదీ సాయంత్రం ఇక్కడ శంకుస్థాపన చేసారు. హోమియోపతి ధర్మాసుపత్రికి ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ వై. శివరామ ప్రసాద్ ప్రారంభోత్సవం చేస్తారు. విద్యా శాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు అధ్యక్షత వహిస్తారు.

'సహకారసంఘాలలో ప్రభుత్వ జోక్యం లేదు'

సహకారోద్యమం రాష్ట్రంలో ముందంజ వేసిందని ఆర్థికమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

ఆంధ్రప్రదేశ్ సహకారోద్యమంలో ఎంతో ముందంజ వేసిందని, దేశంలో మరి రెండు, మూడు రాష్ట్రాలు మాత్రమే దీనిలో ఈ విషయంలో సరితూగగలవని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మొన్న అసెంబ్లీలో చెప్పారు.

సహకారశాఖ పద్దుపై జరిగిన చర్చకు ఆయన జవాబు చెబుతూ సహకార సంఘాల వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం కల్పించుకుంటున్నదన్న ఆరోపణలను ఆయన ఖండించారు.

అక్కడక్కడ కొన్ని ఫిర్యాదులు వినవస్తున్నప్పటికీ, వాటిని సరిచేయవచ్చునని ఆయన చెప్పారు.

సహకార సంఘాలనుంచి లభించే ఋణాలను అధికం చేయడం గురించి ఆయన ప్రస్తావించి, సహకార సంఘాల డిపాజిట్లు పెరిగినప్పుడు ఋణాల సౌకర్యాలు కూడా పెరగగలవని చెప్పారు.

ప్రస్తుతం నూటికి ఏడువంతుల కంటె తక్కువ వడ్డీరేటుకు వ్యవసాయదారులకు ఋణమివ్వడం సాధ్యం కావడంలేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలోని కేంద్ర సహకార భూమి తనఖా బ్యాంకి పని చేస్తున్న తీరును ఆయన ప్రశంసించి, అది దేశంలో ప్రథమ స్థానంలో వున్నదని అన్నారు.

కొనుగోలుదార్ల సహకార సంఘాలను తక్కువగా నిర్వహిస్తున్నందుకు ఎన్. జి. ఓ లను ఆర్థికమంత్రి అభినందించారు.

విజయవాడ రిక్షాడ్రయివర్ల సహకార సంఘం

విజయవాడలోని రిక్షాడ్రయివర్ల సహకార సంఘం వాటా ధనాన్ని సకాలంలో చెల్లించలేకపోయిందని, అందువల్ల అది రిజిష్టరు కాలేదని ఆయన చెప్పారు. అయినా దానిని రిజిష్టరు చేయడానికి ఉత్తర్వులు చేయబడినట్టు ఆయన పేర్కొన్నారు.

మంత్రి సమాధానానికి విమ్మట సహకార శాఖ పద్దు ఆమోదింపబడింది.

తెలుగులో పరిపాలన నిర్వహణ

ముఖ్యమంత్రి ప్రసంగంవివరాలు

హైదరాబాద్, మార్చి 27—

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు, ఎన్నికల ట్రిబ్యునల్స్‌కు జరిగే ఎన్నికల నిర్వహణకు 7,12,600 రూపాయలను మంజూరు చేయాలని మొన్న అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కోరారు.

1963 - 64 లో రాష్ట్ర గవర్నర్‌కు, ఆయన సెక్రటేరియెట్ నిర్వహించికి, జీతాలను యిచ్చే నిమిత్తం, వారికి వైద్య సౌకర్యాలను కల్పించే నిమిత్తం 4,51,200 రూపాయలను గ్రాంటు చేయాలని ఆయన సూచించారు.

మంత్రులు, వారి సిబ్బందికి 7,72,500 రూపాయలను కేటాయించాలని ఆయన కోరారు.

తెలుగు పారిభాషిక పదకోశం

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో అధికార భాషగా తెలుగును ప్రవేశపెట్టిన విషయాన్ని గురించి ఆయన వివరిస్తూ తాలూకా ఆఫీసుల స్థాయిలోను, 20 శాఖల దిగువ స్థాయిలోను తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి ఉత్తర్వు చేశామని ఈ ఉత్తర్వు సమర్థవంతంగా అమలు జరగడానికి తగు కర్యలను తీసుకొన్నామని చెప్పారు.

స్వర్గీయ ఆయ్యదేవర కాళేశ్వరరావు అధ్యక్షతనగల ఒక సంఘం రూపొందించిన తెలుగు పారిభాషిక పదకోశాన్ని ప్రచురించామని, రెండు నెలల్లో దానికి వివిధ కార్యాయాలతుసప్లయిచేయగలమని ఆయనన్నారు.

తెలుగు టైప్‌రైటర్‌కి బోర్డుపై తుది నిర్ణయాన్ని త్వరలోనే తీసుకొనగలమని ఆయన చెప్పారు.

ప్రభుత్వ కార్యాలయాలకు, ప్రభుత్వోద్యోగులకు వసతిని ఏర్పాటు చేసే నిమిత్తం అద్దెలు మొదలైన వాటి వ్యవహారాలను చూసే కంట్రోలర్ పదవిని కొనసాగించవలసిన అవసరం వున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

సమాచార పౌరసంబంధాల శాఖ

సమాచార, పౌర సంబంధాల శాఖ కార్యకలాపాలను గురించి శ్రీ సంజీవరెడ్డి వివరిస్తూ, ఆరు డాక్యుమెంటరీ చిత్రాలను తీయదానికి ఈ శాఖ సంకల్పించినదని, ఇందులో ఒకదానిని రక్షణ కృషిపై తీస్తారని, మరి రెండింటిని సిలిండ్స్ డివిజన్ సహకారంతో నిర్మిస్తారని అన్నారు.

కూచిపూడి నృత్యంపై డాక్యుమెంటరీ

సగానికిసగం ప్రాతిపదికపై వచ్చే ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం సహకారంతో కూచిపూడి నృత్యంపై డాక్యుమెంటరిని తీయడానికి కూడా సమాచార శాఖ నిర్ణయించినదని ఆయన చెప్పారు.

రక్షణ కృషి విషయంలో స్థానిక దినపత్రికలు నెలకు 400 అంగుళాలలో ఉచితంగా ప్రకటన చేస్తున్నవని, జాతీయ రక్షణపై రచనలు సాగించే నిమిత్తం రచయితలకు ప్రోత్సాహమివ్వడానికి ఒక స్కీమును తయారుజేశామని ఆయన అన్నారు.

సమాచార శాఖ యాత్రలను ప్రోత్సహిస్తున్నదని తృతీయ ప్రణాళికలో దీనికోసం 14.54 లక్షల రూపాయల కేటాయింపు జరిగినదని ఆయన చెప్పారు.

రాష్ట్రంలోని గ్రామాలలో 10వేల కమ్యూనిటీరేడియో సెట్లను ఈ శాఖ నిర్వహిస్తున్నదని ఆయన అన్నారు.

సోషలిస్టు సమైక్యం

త్వరలోనే సాధ్యమని శ్రీ ఆర్. సింగ్ ఆశాభావం

లూధియానా, మార్చి 27—ఇండియా సోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ రత్నానారాయణ్ సింగ్ మొన్న

"కేంద్రం నిర్ణయాన్ని ప్రతిఘటించండి"

అసెంబ్లీలోని కమ్యూనిస్టు పక్షం ఉపనాయకుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతిని)

హైదరాబాద్, మార్చి 27— కృష్ణా గోదావరి నదీజలాల విషయంలో కేంద్రం చేసిన నిర్ణయాలను ఆంధ్ర ప్రజలు ప్రతిఘటించాలని, ఈ నిర్ణయాలను వ్యతిరేకించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వంపై వొత్తిడి తీసికొనితీరవాలని అసెంబ్లీలోని కమ్యూనిస్టు పక్షం ఉపనాయకుడు శ్రీ ఎల్ నరసింహారావు మొన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

1951 లో కుదిరిన ఒప్పందాన్ని త్రోసిపుచ్చి కేంద్ర ప్రభుత్వం ఒక చెడు సంప్రదాయాన్ని సృష్టించినదని ఆయన అన్నారు.

కృష్ణా జిల్లాలో 800 శతకోటి మనపుటడుగులను మాత్రమే ఆంధ్రకు కేటాయించడం అంటే సాగులోవున్న పది లక్షల ఎకరాలకు నీరు లభ్యంకాదన్న మాటే నని, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని ఎగువ ప్రాంతాలకు ఎన్నటికీ నీరు సప్లయికాదని ఆయన చెప్పారు.

"1951 తర్వాత చేపట్టిన ప్రాజెక్టులన్నవసరాలకు కావలసిన 679శతకోటి మనపుటడుగుల డీటెలో ఇప్పుడు మనకు 498 శతకోటి మనపుటడుగులుమాత్రమే లభించగలవని, మూడవ ఆయకట్టుకు కావలసిన నీటిలో మూడవవంతు సప్లయి కాలేదని ఆయన వివరించారు

గోదావరినదివిషయంలోతీ తరగోదావరికాల్వ ప్రాజెక్టుక్రింద కడం ప్రాజెక్టుకు సప్లయిచేసే నీరుకాక అదనంగా 41 శతకోటి మనపుటడుగులని మాత్రం కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వంకోరినదని, కేంద్రం దీనిని ఆమోదించి రాష్ట్ర ప్రభుత్వాన్ని తన కోరికకట్టుబడివుండేలా చేసినదని ఆయన అన్నారు దీనివలన తెలంగాణాలో ఆరుజిల్లాలలో 18 లక్షల ఎకరాల సాగవడానికి బదులు మూడు జిల్లాల మూడులక్షల ఎకరాలుమాత్రమే నీటిని పొందుతాయని ఆయన చెప్పారు.

శ్రీ గుమ్మడిదల సుబ్బారావు ప్రకటన

ఆంధ్ర మహాజనసభ అధ్యక్షుడు శ్రీ గుమ్మడిదల సుబ్బారావు మొన్న నొక ప్రకటనచేస్తూ కృష్ణా - గోదావరి జలాల కేటాయింపు విషయంలో కేంద్రమంత్రి హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం చేసిన ప్రకటనకు తన హర్షాన్ని తెలిపారు.

అత్యయిక స్థితిలో తాత్కాలికమైన పరిష్కారం జరిగినదని రాష్ట్రాలు భావించాలని ఆయన అన్నారు.

ఇదివరకే పనిని ప్రారంభించిన ప్రాజెక్టుల నిర్మాణం కొనసాగింపు కేంద్రం అనుమతించినందుకు ఆయన తన సంతోషాన్ని వ్యక్తంచేస్తూ నదీజలాలను గురించి సమగ్రమైన భోగట్టాను సేకరించటానికై ప్రత్యేక సంస్థ ఏర్పాటు అభ్యంతరకరం కాబోదని చెప్పారు

1951 ఒప్పందంపై న్యాయమూర్తుల అభిప్రాయాలను కేంద్రం ప్రకటించాలని ఆయన కోరాడు.

కైకలూరు, దివి తాలూకాలలో కలరా, మశూచి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మార్చి 27—దివి. కైకలూరు తాలూకాలలో కలరా, మశూచి ప్రబలంగా వున్నాయని తెలుస్తున్నది

ఇటీవల జిల్లా ప్రజారోగ్య శాఖాధికారి డాక్టర్ మహంతిని జిల్లా చేసిన విచారణ కొత్తగా ఆ స్థానంలో ఎవరినీ నియమించలేదు ప్రస్తుతం మలేరియా నిర్మూలన శాఖాధికారి జిల్లా ప్రజారోగ్య అధికారి బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

భద్రాచలం ఏజెన్సీకి ప్రత్యేక జిల్లా పరిషత్తు

ఏర్పాటు చేయాలని జిల్లా బోర్డు తీర్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భద్రాచలం మార్చి 27—ఏజెన్సీ జిల్లా బోర్డు అనధికార సభ్యులు మొన్న ఇక్కడ జిల్లా కలెక్టర్ శ్రీ అనదుల్లా సయ్యద్ అధ్యక్షతన సమావేశమై ఏజెన్సీ జిల్లా పరిషత్తును ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు

ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ప్రస్తుతం వున్న జిల్లా బోర్డు రద్దు కాగలదు

ఏజెన్సీ ప్రాంతం పూర్తిగా షెడ్యూల్ ఏరియా అయినందున ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతీసికొనాలని రాజ్యాంగంలో నిర్దేశించారని. కాగా ఖమ్మం జిల్లా పరిషత్తు క్రింద ఈ ప్రాంతాన్ని జేర్చరాదని. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఈ తర్కం కోడ్చడదు కూడ వారు ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

రాష్ట్ర గిరిజన సలహా సంఘం ఇటీవల హైదరాబాద్‌లో సమావేశమై, భద్రాచలం ఏజెన్సీ జిల్లా బోర్డును రద్దుచేసి, దానిని ఖమ్మం జిల్లా పరిషత్తులో విలీనం చేయరాదని, ప్రత్యేక జిల్లా పరిషత్తును ఏర్పాటు చేయాలని అభ్యర్థిస్తూ తీర్మానించిందని కూడ తెలుస్తున్నది.

శ్రీ గోపీకృష్ణచే 17 వ సారి రక్తదానం

మద్రాసు, మార్చి 27— అదివక్త శ్రీ నేళ్ళకూరు గోపీకృష్ణ ఇటీవల మద్రాస్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకికి, పేదల, కృతజ్ఞతగ్రహీతల ప్రయోజనార్థం 17 వ సారి తమ రక్తాన్ని దానం చేశారు. వీరు ఈ రీతి మూడుమాసాలకొకసారి రక్తదానంచేయడం పరిపాటి.

ప్రతి పంటకు నీటి సరఫరా

ప్రభుత్వానికి విజ్ఞప్తి

తెనాలి, మార్చి 27—గుంటూరు, కృష్ణా జిల్లాల ప్రతి ఉత్పత్తిదార్ల సంఘాల అధ్యక్షులు శ్రీ ఆర్. కె. గాదిరాజు, శ్రీ చలసాని నాగభూషణరావు ఈ క్రింది ప్రకటన చేశారు

"ఈ ఉభయ జిల్లాలలోను రైతులందరు మండుటెండల్లో ప్యాకేజి పథకం క్రింద ప్రభుత్వం నీటిసరఫరా, ఎరువులు, సబ్సిడీల విషయంలో యిచ్చిన హామీవల్ల అయిదు వేల ఎకరాలలో మొదటి పంటకు ప్రతి నాటారు కాని నీటి సరఫరా లేక చెట్లు ఎండిపోతున్నవి. ప్రభుత్వం కలుగజేస్తానన్న సౌకర్యాలు కలుగ జేయనట్లయితే మొత్తం పథకం విఫలమవుతుంది.

"నీటి సరఫరా విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకుంటే సగం పంటయైనా దక్కుతుంది.

ఎకరానకు పదిరూపాయల సబ్సిడీ మంజూరు చేయడంలోను, నీటి సరఫరా విషయంలోను వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాము

తండూరులో ఆరోగ్యవారోత్సవాలు

కొత్తగూడెం, మార్చి 27— బెల్లంపల్లి డివిజన్‌లోని తండూరులో ఇటీవల ఆరోగ్యవారోత్సవాల సందర్భంలో ఏర్పాటు చేయబడిన ప్రదర్శనకు సింగరేణి కాలరీస్ డివ్యూటి జనరల్ మేనేజర్ శ్రీ వి. ఎల్ కర్వాండే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో చైనా దురాక్రమణ, దేశరక్షణ కృషి వివరించే పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మశూచి, కలరా వ్యాధుల నిరోధానికి విస్తృత చర్యలు తీసుకొన్నారు కార్మికవాడలలో గృహాలను పరిశుభ్రంగా వుంచినవారికి బహుమతులు ఇచ్చారు.

ఎల్లందు బొగ్గుగనులవద్ద మరొక కొత్త గనికి సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. కర్లాండ్కర్ ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి ఫొటో

విద్యా సంస్థలలో అదనపు తరగతులు

ఏర్పాటుకు ఆర్థిక సహాయం చేయాలని విజయవాడ లయన్స్ క్లబ్ సభలో విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 27—

ప్రభుత్వ సార్వజనీనక విద్యా కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరలో అమలుజరపడానికి లయన్స్ క్లబ్, తదితర సాంఘిక సేవా సంఘాలు ఉదారంగా విరాళాలివ్వాలని విద్యాశాఖ ప్రాంతీయ డివ్యూటీ డైరెక్టర్ శ్రీ పి. ఆదినారాయణ సూచించారు.

స్థానిక లయన్స్ క్లబ్‌వారు ఇంగ్లీషు బోధనా భాషగా త్వరలో రెసిడెన్షియల్ స్కూలు ప్రారంభించడానికి చేసిన ప్రతిపాదనను శ్రీ ఆదినారాయణ శ్లాఘించారు. నిన్న ఇక్కడ లయన్స్ క్లబ్ వారు స్థానిక కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు బహుమతులు, విరాళాలు, ఉపకార వేతనాలు సమర్పించే సందర్భంలో ఏర్పాటు చేసిన సభలో శ్రీ ఆదినారాయణ ప్రసంగించారు.

6-11 ఏండ్ల మధ్య పిల్లలకు నిర్బంధిత విద్య జరగాలనే హామీకాక విద్యా కార్యక్రమం. రెసిడెన్షియల్ స్కూలు వల్ల నిర్వహించబడక పోయినప్పటికీ అవి సైనిక పాఠశాలలగానైనవి చేస్తాయని శ్రీ ఆదినారాయణ అన్నారు.

ఇంగ్లీషు బోధనా పాఠశాలలకు, ఇతర పాఠశాలలకు విద్యా విధానంలో పెద్ద తేడా ఏమీ లేదని ఆయన అన్నారు. వివిధ కోర్సుల బోధన 14 ఏండ్ల వయస్సు దాటిన తర్వాత ప్రారంభించబడాలని ఆయన వివరించారు. ఇంగ్లీషు భాష ప్రమాణంలో మినహా, ఇంగ్లీషు బోధనా పాఠశాలకు మిగతా పాఠశాలలకు తేడా లేదని శ్రీ ఆదినారాయణ స్పష్టపరిచారు. అందుకొరకే రాష్ట్ర విద్యాశాఖ వారు మూడవ తరగతి నుంచి ఇంగ్లీషు ప్రవేశపెట్టాలని నిర్ణయించారని చెప్పారు.

జిల్లాకు ఒక ఇంగ్లీషు బోధనా పాఠశాల చొప్పున నెలకొల్పాలని ప్రభుత్వ సంకల్పమని, ఇది మితిమీరిన వ్యయంతో కూడినందున ప్రస్తుతానికి సర్కారు జిల్లాలలో కొన్ని పాఠశాలలు నెలకొల్పడానికి నిర్ణయించబడిందని చెప్పారు. ప్రజలకు అందుకు అవసరమైన ధనం, స్థలం సేకరించాలని చెబుతూ ఈ సందర్భంలో గుంటూరు స్కూలు నిర్మాణానికి అక్కడ రెండువందల ఎకరాల భూమి కొన్నారని, 15 లక్షల రూపాయలు సేకరించారని శ్రీ ఆదినారాయణ చెప్పిదించారు. కృష్ణాజిల్లా ప్రజలు కూడా అదే విధంగా ముందుకు రావాలని ఆయన అన్నారు.

లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు శ్రీ వెంకయ్య నాయుడు జాతీయ రక్షణ నిధికి 1503 రూపాయల చెక్కును విజయవాడ సబ్ కలెక్టర్ శ్రీ ఎస్. బి. గిరికి అందజేశారు.

స్థానిక కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు సబ్ కలెక్టర్ బహుమతి ప్రదానం చేశారు.

సింగరకొండ తిరునాళ్లు

అర్. టి. సి. వారిచే తగిన సౌకర్యాలు ఏర్పాటు

గుంటూరు, మార్చి 27—గత ఏడవ తేదీన గుంటూరు జిల్లా సింగరకొండ తిరునాళ జరిగింది. గుంటూరు ఆర్. టి. సి. అధికారులు, బస్సుల సిబ్బంది చూపిన కార్యదీక్షవల్ల వారు కలుగజేసిన ప్రయాణ సౌకర్యాలు, తదితరాలవల్ల ఈ సంవత్సరం ఈ క్షేత్రానికి 75 వేల మంది యాత్రికులు వచ్చినట్టు తెలుస్తున్నది. నాలుగు సంవత్సరాల క్రితం మూడు వేల మంది యాత్రికుల కంటే యెక్కువ రాలేదట.

ఒంగోలు, రావినూతల, చిలకలూరిపేట, సత్రాలపేట, వినుకొండ, మేదరమెట్ల మొదలైన పది కేంద్రాల నుంచి 50 ప్రత్యేక బస్సులను యాత్రికుల సౌకర్యం కొరకు ఏర్పాటు చేశారు. 4 యూనిట్లలో 8 బుకింగు ఆఫీసులు ఏర్పాటు చేసి రిటరన్ టిక్కెట్లు కూడా యిచ్చారు.

సింగరకొండలో యాత్రికులకు మంచినీటి సౌకర్యాన్నికూడా ఆర్.టి.సి. వారే ఏర్పాటు చేశారు. బస్సులను సిబ్బంది త్వరత్వరగా నడపడం వల్ల యెక్కువ యాత్రికులు రాగలిగారు. బస్సు కార్మికులు చూపిన సహకారాన్ని, దీక్షను అధికారులు ప్రశంసించారు. పత్రికా విలేకరులకు బస్సు స్టాములు ఇవ్వబడ్డాయి.

కుటుంబనియంత్రణ ప్రాధాన్యం

తాడిమళ్ళ సభలో శ్రీ అల్లూరి బాపినీడు వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, మార్చి 27— ఇక్కడకు సమీపంలోని తాడిమళ్ళ గ్రామంలో గత 18 వ తేదీనుంచి 21 వ తేదీ వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవారు కుటుంబ నియంత్రణ శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన ప్రదర్శనకు నిడదవోలు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పి. కాశీవిశ్వనాథం ప్రారంభోత్సవం చేశారు. తరువాత జరిగిన బహిరంగసభకు జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి బాపినీడు ఎం. ఎల్. ఎ. అధ్యక్షత వహించారు. దేశ ప్రయోజనాలదృష్ట్యా కుటుంబ నియంత్రణ అవసరం ఎంతైనా గలదని శ్రీ బాపినీడు వివరించారు. శ్రీ ఎన్.వి. వి. ఆర్. ఆంజనేయులు, శ్రీ సి హెచ్. వెంకటపతిరాజు కూడా ప్రసంగించారు.

ఈ శిబిరంలో 25 మంది పురుషులకు 15 మంది స్త్రీలకు శిక్షణ ఇచ్చారు.

శ్రీ తర్ల సత్యనారాయణ వందన సమర్పణ చేశారు.

శ్రీ జె. వెంగళరావుకు పితృవియోగం

ఖమ్మం, మార్చి 27—రాష్ట్ర పంచాయతీ సమాఖ్య అధ్యక్షులు, ఖమ్మం జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ జలగం వెంకటరావు గారి తండ్రి శ్రీ వెంకటరావు 19 వ తేదీ రాత్రి స్వల్పకాలిక అస్వస్థతతో తమ స్వగ్రామం ఐయ్యవగూడెంలో మృతి చెందారు. వీరి వయస్సు 74 సంవత్సరాలు

గుంటూరు మార్కెట్టు

నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదల

గుంటూరు, మార్చి 27 — గత 5, 6 రోజులలోను గుంటూరు మార్కెట్టులో కందులు, పెసలు, మినుములు, దవియాలు మొదలగు దినుసులకు బస్తా 1 కి 5 రూపాయల వరకు ధర పెరిగినది. ఇటీవలనే వంద దారకు కూడా బస్తాకు 5 రూపాయలు పెరిగినది.

కిరసనాయిలు సీసా అరణాలు అమ్ముతున్నారు. అగ్గిపెట్టెలు 6, 7, 8 నయాపైసలు అమ్ముతున్నారు. అగ్గిపెట్టెలో వుండవలసిన పుల్లలు లెక్క ప్రకారం కాకుండా 4, 5 పుల్లలు తక్కువ వుండడం, వున్న పుల్లలలో నాణ్యత, అయినింటికి మందు లేకపోవడం మొత్తం పుల్లలు వాడేవరకు పెట్టె పక్కనుండే మందు విలువకి పోవడం గమనించక తగ్గ విషయాలు.

కొత్తవంగల్లులో తంగచాపల నేత కేంద్రం

జిల్లా కలెక్టర్ చే ప్రారంభోత్సవం

నెల్లూరు, మార్చి 27— కొత్తవంగల్లు గ్రామ సమీపంలోని గాంధి జనసంఘం కూనాది కాలనీలో తుంబాప నేత శిక్షణ కేంద్రానికి నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. రాజగోపాల్ మొన్న ప్రారంభోత్సవం చేశారు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. కుందరాశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు.

కొత్తవంగల్లు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ చక్కా రామయ్య అతిథులకు స్వాగతం చెప్పారు. యానాదివారికి అడవిలో 200 ఎకరాలు మంజూరు చేయవలసిందిగా ఆయన కలెక్టర్‌కు ఒక వినతిపత్రం సమర్పించారు.

కాలనీవాసులు రక్షణనిధికి 58 రూపాయలు కలెక్టర్‌కు సమర్పించారు.

కలెక్టరు శ్రీ రాజగోపాల్ ప్రసంగిస్తూ వారిని అభినందించారు. భూమి మంజూరు చేయడంలో తగు సహాయం చేస్తానని వాగ్దానం చేశారు. శ్రీ ఎన్. కుందరాశేఖరరెడ్డి శ్రీ కె శ్రీనివాసులురెడ్డి ప్రసంగించారు. శ్రీ చక్కా రామయ్య వందన సమర్పణచేశారు.

విజయవాడ మునిసిపల్ సిబ్బంది సంఘాల సమావేశం

వివిధ సమస్యలపై చర్చ

విజయవాడ, మార్చి 27— విజయవాడ మునిసిపల్ సిబ్బంది సంఘాల అధ్యక్ష కార్యదర్శులు నిన్న ఇక్కడ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి శ్రీ శంకర కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశమయ్యారు.

మునిసిపల్ సిబ్బందికి సంబంధించిన అనేక సమస్యలను ఈ సమావేశంలో చర్చించారు. మునిసిపల్ సిబ్బంది గృహనిర్మాణ సహకార సంఘం, వినియోగదారుల సహకార సంఘం నెలకొల్పే విషయం కూడా వీరు చర్చించారు.

ఈ సందర్భంలో మునిసిపల్ చైర్మన్, కమిషనర్‌ల వద్దకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపాలని నిర్ణయించారు.

ఆకూరు వద్ద జీనాబ్ నదీగర్భం నుంచి ఒకలక్ష కొయ్య స్లీపర్లు కొట్టుగొని పోయినట్టు జమ్మూవార్త.

ప్రత్తినుంచి గింజను వేరుచేసే మిల్లులు

తెనాలి, గుడివాడలలో ఖాదీబోర్డువారు ఏర్పాటు చేయాలని అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, మార్చి 27—తెనాలి, గుడివాడలలో ఏప్రిల్ నెలాఖరులోగా ప్రతినుంచి గింజలను వేరుచేసే మిల్లులను ఖాదీబోర్డు పర్యవేక్షణ క్రింద నెలకొల్పవలసిన అవసరాన్ని కృష్ణా, గుంటూరుజిల్లాల ప్రతి ఉత్పత్తిదారుల ప్రతినిధివర్గం ఇటీవల హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ఖాదీగ్రామోద్యోగమండలిఅధ్యక్షుడు శ్రీ పి. తమ్మారెడ్డి కలుసుకొని వివరించారు

ఈ ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు ఆర్. కె గాదిరాజు, కృష్ణా జిల్లా ప్రతి ఉత్పత్తి దార్ల సంఘం అధ్యక్షుడు శ్రీ చలసాని నాగభూషణం వై. వి. సుబ్బారావు జి. వివేకానందం ప్రభృతులు వున్నారు మిల్లర్లు గింజవేరు చేసిన ప్రత్తి కొంటున్నారని వారు వివరించారు. కృష్ణా, గుంటూరు జిల్లాలలో ఉత్పత్తియైన ప్రత్తిని ఆ ప్రాంతంలోని అంచర పరిశ్రమలకు పనియోగించడానికి ఖాదీ బోర్డువారు కొనాలని ఆ ప్రతినిధి వర్గం సూచించింది.

ఖాదీ బోర్డు అధ్యక్షుడు తమ విజ్ఞప్తిని సావధానంగా విని ప్రత్తి నుంచి గింజను వేర్పాటు చేసే మిల్లుల నెలకొల్పుతామని వాగ్దానం చేశారని శ్రీ గాదిరాజు వివరించారు.

ఈ ప్రతినిధి వర్గం వారు రెవిన్యూ, వ్యవసాయ శాఖ మంత్రులను కూడా కలుసుకొని ప్రత్తి రైతులకు ప్రోత్సాహం యివ్వవలసిందిగా అభ్యర్థించారు.

రాజేన్‌బాబు చితాభస్మం

విజయవాడ, మార్చి 27— భారత ప్రథమ రాష్ట్రపతి కీ. శే. డాక్టర్ రాజేంద్ర ప్రసాద్‌గారి చితాభస్మం హైదరాబాదువద్ద మూసీనదిలో కలుపుటకుగాను పాట్నానుంచి హైదరాబాదు తీసుకు వెడుతూ ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ సి. వి. రాజారావు మొన్న రాత్రి పూరీ-హైదరాబాదు ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడమీదుగా వెళ్ళారు. ఆ సమయంలో విజయవాడ రైలుస్టేషన్‌లో సర్వోదయ కార్యకర్తలు రాజేంద్ర ప్రసాద్‌గారి చితాభస్మం ఉంచబడిన కలశానికి శ్రద్ధాంజలి సమర్పించారు. వీరిలో శ్రీయుతులు గోరా, ఎల్లూరాం, లవణం, రామకృష్ణ, గోరాగారి సతీమణి శ్రీమతి సరస్వతి మొదలైన ప్రముఖు లున్నారు.

నిడదవోలులో తాటిచక్కెర ప్రయోగ పథకం

ఖాదీ, గ్రామోద్యోగ కమిషన్ వారిచే త్వరలో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, మార్చి 27 — ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ వారు ఇక్కడ తాటి చెక్కెర ప్రయోగాత్మక పథకాన్ని ప్రారంభిస్తున్నారు. తాటి చక్కెర ఉత్పత్తిపై పరిశోధనకు ఈ పథకం ప్రారంభిస్తున్నారు. ఇక్కడ రోజుకు టన్ను తాటి చక్కెర ఉత్పత్తి అవుతుంది. ఇదియాలో ప్రారంభిస్తున్న ఈ పరిశ్రమలో ఖాదీ మొదటిది. ఈ పథకానికి అనుబంధంగా ఒక ప్రయోగాత్మక శాల, కొంత మంది రసాయనిక నిపుణులు, పని చేస్తారు. దీనిని జాతీయ తాటి చక్కెర కేంద్రంగా పరిగణిస్తారు.

ఈ కేంద్రంలో ప్రతి రోజూ టన్ను చక్కెర ఉత్పత్తి అవుతుంది. రెండు లక్షల 50 వేల రూపాయల వ్యయంతో దీనిని నెలకొల్పుతున్నారు

యంత్రం నెలకొల్పడానికి ప్రాథమిక పరిశీలన జరిపేందుకు ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ సాంకేతిక నిపుణుడు శ్రీ జి. ఎ. దేశాయ్ ఇటీవల ఇక్కడకు వచ్చారు. ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తాటి పారిశ్రామిక సహకార సమాఖ్య వారితోను, అధికారులతోను చర్చలు జరిపారు.

ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడు ప్రొఫెసర్ ఏ. వర్మార్ మొన్న గంగావరి కాలువ నిటిలో మునిగిపోయాడని, అతని శవంకోసం గాలిస్తున్నారని బులెట్టిన్ వార్త.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

బోడపాడు పంచాయతీ

బోడపాడుపంచాయతీలో వీధిరోడ్లపై లైట్లు, లైట్ల స్థంభములు 10-4-63 తేదీ పగలు 12 గంటలకు యీ దిగువ పంతకం చేసిన వారిచే బహిరంగ వేలం వేయబడును. కావలసినవారు ఎప్పుడైనను పగలు 10, 5 గంటలలోగా వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

ప్రెసిడెంటు,
బోడపాడు, 22-3-63.

పెండరు నోటీసు

పెదమజ్జిపాలెం పంచాయతీ సమితి

పెదమజ్జిపాలెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి 25-4-63 తేదీ సాయంత్రం 4 గంటల వరకు, విజయనగరం తాలూకా గంట్యాడ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్‌గారినే, వారికార్యాలయంలో సీలు వేసిన పెండర్లు స్వీకరించబడును. పెండర్లు ఆరోజు సాయంత్రం 5 గంటలకు తెరవబడును పెండర్లు తెరిచే సమయంలో పెండర్‌దార్లు గాని, వారినుంచి అధికారము పొందిన ప్రతినిధిగాని హాజరు కావాలి పెండర్ నె 2 పారమ్‌లో వుండాలి. పెండరుకు సంబంధించిన డ్రాయింగులు, నరకలు మొదలైనవాటికి సంబంధించిన స్పెసిఫికేషన్స్ వివరాలు, కార్యాలయం పనిచేసే రోజులలో 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య హెడ్ క్లర్కు వద్ద చూడవచ్చును.

పెండర్లు సీల్డు కవరులలో గంట్యాడ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్ చిరునామాకు పంపాలి. పని పేరు, పెండరుదారు పేరు కవరుపై పేర్కొనబడాలి. పెండరుదార్ల సూచనల్లో వున్న అదేశాలకు పెండరుదారుల కట్టుబడి వుండాలి. పెండర్ అంచనాలకంటే కోత గాని, పెంపుదల గాని సవరించే పెండర్లు, నిర్ణీత నత్రాలలో, నకాలంలో సమర్పించబడని పెండర్లు త్రోసివేయబడును అన్ని పెండర్లుగాని, లేదా ఏ పెండరైనాగాని, ఎట్టి కారణం చూపకుండా త్రోసివేసే హక్కులు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రిజర్వు చేసుకొన్నారు.

పెండర్ షెడ్యూల్స్, పెండర్ నరతులు పంచాయతీ సమితి కార్యాలయంనుంచి వ్రాతపూర్వకమైన దరఖాస్తుద్వారా పొందవచ్చును. పెండరు షెడ్యూల్సు అమ్మకం పన్నుతో సహా రు 5-10 నయాపైసలు. పంచాయతీ సమితి కార్యాలయం పనిచేసే రోజులలో 15-4-63 నుంచి 24-4-63 తేదీల మధ్య చెల్లించి పొందవచ్చును. ఈ సమితిలోని రిజిస్టర్డ్ కంట్రాక్టర్లు మాత్రమే ఈ పనికి పెండర్లు సమర్పించడానికి అర్హులు పెండర్‌తో విడిగా ఇన్‌కమ్ టాక్స్ క్లియరెన్స్ సర్టిఫికెట్, గంట్యాడ పంచాయతీ సమితి పిలుపుకు జమకట్టేట్టుగా, గంట్యాడ బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్‌కు చెల్లించేట్టుగా 950/- రూపాయలకు బ్యాంక్ డ్రాఫు పంపాలి, ఆ డ్రాఫు విజయనగరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లింపబడేదిగా వుండాలి.

1. పని పేరు: పెదమజ్జిపాలెంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం.
2. అంచనా మొత్తం: రు 33,000/-
3. ఎర్నెస్టు సొమ్ము ధరావతు: రు 950/-
4. ఒప్పందం పారం: నె 2
5. ఇతర తద్రకత ధరావతు: రు 950/-
6. పూర్తి చేయవలసిన కాలం: (ఆరు మాసాలు) ఒప్పందం అమోదించిన తేదీ లగాయతు 6 నెలలు.

గంట్యాడ, (సం) వై. బి. అమ్మిరాజు.
26-3-63 బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్.

ఆకాశవాణి

శుక్రవారం, మార్చి 29

(శక 1885 చైత్ర 8)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 ఆంగ్లంలో వార్తలు 6-45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే). 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 గాంధీ మార్గం, 7-30 శ్రీ. పకుపతి ప్రణమామ్యహం-రంజని (వామదేవాచార్య) శ్లోకం-రాగమాలిక, 8-00 అంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి గీతాలు (హైదరాబాద్ నుంచి రిలే). 8-30 హైదరాబాద్ వలె, మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 రేడియో కళాశాల: విశ్వవిద్యాలయాలకు, 1-30 భారతదేశం - చైనా భూతం రూపకం, 1-50 తెలుగులో వార్తలు. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 జయభేరి (హైదరాబాద్ నుంచి రిలే). 7-45 సంగీత కచేరీ (మద్రాస్ నుంచి రిలే). 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 జగన్నాత నాటక, 9-45 తిరుపతిలో జరిగే 'అన్నమాచార్య' ఉత్సవ సంగీత కచేరీల నుంచి కొన్ని కట్టాలు, 10-30 ఆంగ్లమున వార్తలు, 10-35 వాతావరణ మూతన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 కార్యక్రమ వివరణ, 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రస్తుతాంశం, 7-20 గాంధీ మార్గం, 7-30 వరూసుందరం అయ్యర్, ఎమ్. ఎస్, గోపాలకృష్ణన్: వయోలిన్ యుగళం, 7-45 జె వి. ఎస్. రావు: బయాల్, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి పాటలు, 8-30 ఎస్. ఎస్. శ్రీనివాసన్: వీణువు. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుంచి రిలే). 1-00 రేడియో కళాశాల (విజయవాడ నుంచి రిలే). 1-30 సితార్ నదన్: విశ్వవిద్యాలయానికు, 1-50 తెలుగులో వార్తలు, 2-00 హైదరాబాద్ వలె. సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 7-00 తెలుగులో వార్తలు, 7 30 హైదరాబాద్ వలె. 7-45 కర్ణాటక సంగీత కచేరీ (మద్రాస్ నుంచి రిలే), 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు, 9-30 నాటిక (విజయవాడ నుంచి రిలే) 10-15 శాస్త్రీయ సంగీత. 10-30 ఆంగ్లములో వార్తలు, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

39.42 మీ (3855 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 హైదరాబాద్ ఎ వలె. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఎస్. రామకృష్ణ అయ్యర్. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 జయభేరి రూపకం రచన: గొల్లపూడి మారుతిరావు. 7-45 హైదరాబాద్ ఎ వలె, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 అన్నమాచార్య ఉత్సవం (విజయవాడ నుంచి రిలే), 10-30 హైదరాబాద్ ఎ వలె, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం, 7-05 వాద్య స

నదీజలాల సమస్యపై కేంద్రం నిర్ణయాలు

అసెంబ్లీతో సంప్రతించకుండా రాష్ట్ర ప్రభుత్వం సమ్మతించినందుకు విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 27—

నదీజలాల సమస్యపై కేంద్రం చేసిన నిర్ణయాలను గురించి శాసనసభకు తెలియజేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడంలోగల ఔచిత్యాన్ని కమ్యూనిస్టు పక్షం ఉపనాయకుడు శ్రీ కె. ఎల్. నరసింహారావు నిన్న అసెంబ్లీలో ప్రశ్నించారు.

రాజధాని నిర్మాణ, మంత్రులు, శాసనసభల నిర్వహణవ్యయం వద్దులను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, సభలో ప్రవేశపెట్టిన సందర్భంలో శ్రీ నరసింహారావు దీన్ని ప్రారంభిస్తూ పై విధంగా చెప్పారు.

నదీజలాల సమస్యను ప్రస్తావించి, ముఖ్యమంత్రి మొన్న చేసిన ప్రకటన ఈ సమస్యపై కేంద్రం చేసిన నిర్ణయాలు అయినట్లు ముందుగానే తెలిసినట్లు ఋజువు చేస్తున్నదని ఆయన అన్నారు.

1951 ఒప్పందానికి కట్టుబడి వుండాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని గుర్తుచేసి, నదీజలాల సమస్యపై కేంద్రం చేసిన నిర్ణయాలను శాసనసభకు వివరించకుండా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించడం ఎంత సరైన పనియని అని శ్రీ నరసింహారావు ప్రశ్నించారు.

శ్రీశైలం, పోలవరం ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కేంద్ర మంత్రి శ్రీ హుమాయిన్ మహమ్మద్ ఇబ్రహీంలు చేసిన ప్రకటనలో శేషం కనబడుతున్నదని ఆయన పేర్కొన్నారు.

ఇంతలో స్పీకరు సుబ్బారెడ్డి జోక్యం చేసుకొని గౌరవ సభ్యుడు నదీజలాల సమస్యపై ప్రసంగిస్తున్నందుకు తాను అత్యంతరం చెప్పనని కాని ఈ సమస్య కర్నూలు వచ్చినప్పుడు మాట్లాడడం సముచితమని సూచించారు.

శ్రీ నరసింహారావు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ముఖ్యమంత్రి వెలిబుచ్చిన విషయాలు ప్రజలను తప్పుత్రోవకు పట్టించేవిగా వుండగలవని చెబుతూ, ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి, కేంద్రంతో "లాలూచీ" పడినవని ఆరోపించారు.

స్పీకరు కలుగజేసుకుని గౌరవ సభ్యుడు తన భావాలను ప్రకటించడంలో పదాలను వాడడంలో జాగ్రత్త వహించాలని అన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సభ్యుడు అతడు తమకు తోచిన విధంగా మాట్లాడగల స్వేచ్ఛ కలదన్నారు "ఎవరైనప్పటికీ బాధ్యతారహితంగా మాట్లాడవచ్చును" అని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి వెలుబుచ్చిన అభిప్రాయాలను గురించి వివరిస్తుంటే ఆయన తన (ముఖ్యమంత్రి) ఆగ్రహం వస్తున్నదని శ్రీ నరసింహారావు అన్నారు.

విద్యాదంలోవున్న కమ్యూనిస్టు నాయకులను విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ జి సంజీవరెడ్డి మాట్లాడుతూ అవినీతి నిరోధక శాఖాధికారులు, పోలీసు శాఖలోని కొందరు ఉన్నతోద్యోగులకు వ్యతిరేకంగా వున్నట్లు తెలియవచ్చినదని, ఈ విషయమై దర్యాప్తు జరిపించాలని కోరారు.

శాసనసభ్యులు వారే ఉత్తరాలకు సాధారణంగా మంత్రులు సమాధానాలు పంపడం లేదని శ్రీ గౌతు లచ్చన్న అన్నారు ముఖ్యమంత్రి కార్యాలయంవారు మాత్రం అప్పుడప్పుడు ఉపేక్షకమైన సమాధానాలు పంపుతున్నారని చెప్పారు

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సభ్యులు పంపిన లేఖలకు తాను సమాధానాలు పంపుతున్నానని, అయితే రాయబారవర్గాల తరఫున వచ్చేవానిని ప్రభుత్వంలోని ఆయాశాఖలకు పంపించడం జరుగుతున్నదని వివరించారు. ఈ విషయంలో శ్రీ లచ్చన్న మరే ప్రతిపాదనను సూచించినప్పటికీ తాను అంగీకరించగలనన్నారు.

సభ్యులు వ్రాసే లేఖలకు మాత్రమే సమాధానాలు పంపడంలేదని చెప్పడం వాస్తవం కాదని కాంగ్రెసుసభ్యుడు శ్రీ పి గున్నయ్య అన్నారు ఇప్పటి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుంచి ఒక్క శ్రీకాకుళం జిల్లామేగాక, రాష్ట్రమంతా అన్నిరంగాలలోను అభివృద్ధి పొందిస్తున్నదని శ్రీ గున్నయ్య ఉద్ఘాటించారు.

గ్రామీణ ప్రాంతాలలో సహకారోద్యమం అభివృద్ధికి కృషి

ఢిల్లీ గోష్ఠిలో సూచన

న్యూఢిల్లీ, మార్చి 27 — భారత జాతీయసహకారసంఘంఅధ్యక్షుడు శ్రీ వి. టి కృష్ణమాచారి మొన్న ఇక్కడ మాట్లాడుతూ దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో సహకారోద్యమాన్ని త్వరితగతిని అభివృద్ధి పరచవలసిన అవసరాన్ని స్పష్టం చేశారు.

శ్రీ కృష్ణమాచారి సహకార విద్యాధికారుల గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ, వ్యవసాయోత్పత్తులను హెచ్చించడానికి దేశంలో వ్యవసాయ సహకార సంఘాలు, గ్రామ పంచాయతీలు పరస్పర సహకారంతో కృషి చేయడం అవసరమని తెలిపారు.

సహకార జీవన వద్ధతులవల్ల యువకులు విశేషాసక్తిని, ఉత్సాహాన్ని చూపుతున్నారని, సహకారోద్యమాభివృద్ధికి యువకుల ఉత్సాహాన్ని మళ్ళించే కృషిని జాతీయ సహకార సంఘంవారు నిర్విహించవలసి వున్నదని, విద్యావంతులైన యువకులు సహకారోద్యమంలో ప్రవేశించేటట్టు చూడాలని ఆయన అన్నారు

కలకత్తాలో మూడు అగ్ని ప్రమాదాలు

కలకత్తా, మార్చి 27— కలకత్తాలో మొన్న మూడు పెద్ద అగ్నిప్రమాదాలు సంభవించినవి.

ఒక గోడౌన్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో మంటలను ఆదుపులోకి తీసుకురావడంలో సమర్థులైన ఒక అగ్నిమానక దళం అధికారి, మరి నలుగురు అగ్నిమానక దళ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆసుపత్రిలో చేర్చారు.

మైకా ఉత్పత్తి గోడౌన్‌లో సంభవించిన ప్రేలుడు పరిశంగా నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. ప్రభుత్వ పారిశ్రామిక వాటిక గోడౌన్‌లో మరొక అగ్నిప్రమాదం సంభవించినది.



భారతీయ రైల్వే వినియోగదారుల సంప్రతింపుల సంఘం 15 వ వార్షిక సమావేశం మొన్న న్యూఢిల్లీలోని రైల్వే భవనంలో జరిగినప్పుడు, కేంద్ర రైల్వేమంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం,

నదీ జలాల పంపిణీ:

"కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను పూర్తిగా అమలు జరపాలి"

అవి రాష్ట్రాల మధ్య సుహృద్భావాన్ని కలిగించడానికి అనువుగా వున్నవని లోకసభలో శ్రీ కె. ఎల్. రావు వివరణ

1951 ఒప్పందం ఎవరికి నష్టదాయకం కాదని గుల్జారీ నివేదికవల్ల విదితమవుతున్నట్టు ఆచార్య రంగా విశదీకరణ

న్యూఢిల్లీ, మార్చి 27—

కృష్ణా, గోదావరి జలాల పంపిణీపై కేంద్రం నిర్ణయాలవల్ల ఆంధ్రప్రదేశ్‌కు తక్కువగానే నీరు లభించినా మొత్తంమీద ఆ నిర్ణయాలు ఏ రాష్ట్రం శ్రేయస్సుకు భంగం కలిగించ లేదని, అందువల్ల తాను వాటిపట్ల హర్షం వెలిబుచ్చుతున్నానని కాంగ్రెస్ సభ్యుడు డాక్టర్ కె. ఎల్. రావు నిన్న లోకసభలో తెలిపారు.

స్వతంత్ర పార్టీ నాయకుడు ఆచార్య రంగా నిన్న లోకసభలో ప్రసంగిస్తూ 1951 వ సంవత్సరపు ఒప్పందంవల్ల ఈ నదీ జలాలతో సంబంధం గల ఏ రాష్ట్రానికి నష్టం సంభవించ లేదని గుల్జారీ కమిషన్ నివేదికవల్ల విదిత మవుతున్నదన్నారు.

నీటిపారుదల, విద్యుత్శక్తి మంత్రిత్వశాఖ వద్దులపై నిన్న లోకసభలో జరిగిన చర్చలో ఈ నదీజలాల విషయం ప్రస్తావనకు వచ్చింది

డాక్టర్ కె ఎల్ రావు ఈ విషయాన్ని గురించి మాట్లాడుతూ కేంద్రం నిర్ణయాలు వివిధ రాష్ట్రాల మధ్య సుహృద్భావపూరిత వాతావరణాన్ని సృష్టించడానికి అనువుగా వున్నవన్నారు

మూడు రాష్ట్రాల మధ్య అంగీకారం కుదరనందున ప్రస్తుతానికి అమలుజరపదగిన ఒక కార్యక్రమాన్ని కేంద్రమంత్రి రూపొందించారని ఆయన అన్నారు

కేంద్రం నిర్ణయాలను ఆమోదించి పూర్తిగా అమలు జరపవలసిన అవసరం వున్నదని కె.ఎల్.రావు తెలిపారు. కేంద్రం తీర్పు న్యాయవ్యవస్థంగా వున్నదని బాధ్యతగల ఇంజనీరు గాను, పౌరుడు గాను తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

ఈ నిర్ణయాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు తక్కువగానే నీరు లభించినా, ఈ విషయంలో తాను తగాదాకు దిగదలచుకోన లేదని కూడా కె. ఎల్. రావు తెలియజేశారు.

ఈ రెండు నదులలోని జలాలను పూర్తిగా వినియోగించుకొనడానికి ఏడు వందల కోట్ల రూపాయల వరకు ఖర్చు కాగలదని, కాని మూడు సంవత్సరాల కాలంలో ఈ మూడు రాష్ట్రాలు నీటిపై 120 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు పెట్టినవని ఆయన చెప్పారు.

ఆచార్య రంగా ప్రసంగిస్తూ గుల్జారీ కమిషన్ నివేదికను బట్టి 1951 వ సంవత్సరపు ఒప్పందం వల్ల ఏ రాష్ట్రానికి నష్టం సంభవించ లేదని విదిత మవుతున్నదన్నారు

అయినా రాష్ట్రాల మధ్య అనవసరపు తగాదా జరుగుతున్నదని, ఇంతేగాక దీనివల్ల సుమారు రెండు సంవత్సరాలపాటు వివిధ అభివృద్ధి పథకాల నిర్వహణకు కూడా అంతరాయ మేర్పడినదని రంగా గారు తెలిపారు.

ఈ అభివృద్ధికి అవరోధ మేర్పడకుండా కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాలు యిప్పుడు శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.

ఈ పథకాల అమలుకు కావలసిన సరకులు సరఫరా అయ్యేటట్టు కేంద్రం చూడాలని, ఈ అంశంపై మంత్రిత్వ శాఖల మధ్య వివాదాలు వుండరాదని ఆయన అన్నారు.

నీటి పారుదల పథకాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా సొమ్ము వెచ్చిస్తున్నా తగిన ఫలితాలు కనిపించడం లేదని ఆయన అన్నారు.

దేశంలో వరదల నష్టాన్ని గురించి రంగా గారు ప్రస్తావిస్తూ వరద దెబ్బకు గురయిన ప్రాంతాలకు సహాయంచేసేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ నిధికి కేంద్రం, రాష్ట్రాలుకూడా సమానంగా విరాళాలివ్వాలని, ఐక్యరాజ్యసమితి సహాయాన్ని కూడా అర్థించాలని ఆయన అన్నారు.

నీటిపారుదల శాఖ వద్దులపై చర్చను కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కారడీప్ రాయ్ ప్రారంభిస్తూ విద్యుత్శక్తి పథకాలకు అధిక ప్రాధాన్య మివ్వాలని, అప్పుడే వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధి చెందే అవకాశం వుంటుందని అన్నారు.

దామోదరలోయకు సంబంధించిన కార్పొరేషన్ నిర్వహించబడుతున్న విధానాలను విచారించి, అది సక్రమంగా వని చేయడానికి తగిన సూచనలు చేయడానికై ఒక సంఘాన్ని నియమించాలన ఆయన సూచించారు

పశ్చిమ బెంగాల్ విద్యుత్ బోర్డు చాలా మందకొడిగా పాగుతున్నదని కూడా ఆయన అన్నారు

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్ ఎన్ చతుర్వేది ప్రసంగిస్తూ దేశంలో విద్యుత్శక్తి కొరతవల్ల పరిశ్రమల అభివృద్ధికి ఆటంకమేర్పడు తున్నదన్నారు.

మహారాష్ట్రకు చెందిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్ ఎస్. మోరే మాట్లాడుతూ కృష్ణా, గోదావరి జలాల పంపిణీ విషయంలో తమ రాష్ట్రాన్ని నిర్లక్ష్యంగా చూసినట్టు ఆరోపించారు.

నీటిపారుదల సౌకర్యాల విషయంలో మహారాష్ట్ర చాలా తక్కువస్థాయిలో వున్నందున ఆ పదుపాయాలు కలిగించ వలసిన బాధ్యత కేంద్రంపై వున్నదని ఆయన అన్నారు.

చిన్ననీటిపారుదల పథకాలవల్ల ప్రభుత్వం ఎక్కువశ్రద్ధ వహించాలని జనసంఘం సభ్యుడు శ్రీ ఓంకార సింగ్ కోరారు.

అంతర రాష్ట్రీయ వివాదాలను కేంద్రం పరిష్కరించాలనికూడా ఆయన సూచించారు.

మైసూరుకు చెందిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ ఎ జెయిన్ ప్రసంగిస్తూ కృష్ణా, గోదావరి జలాల కేటాయింపుపై ప్రభుత్వ నిర్ణయంలో మైసూరుకు పంపిణీచేసినంత వరకు కొంత వివక్షత చూపబడినదన్నారు.

అయితే అన్ని రాష్ట్రాలను సమానంగా చూసేటట్టు కేంద్ర ఇరిగేషన్ మంత్రి తన నిర్ణయాన్ని సవరించుకొనడానికి యింకా అవకాశం వున్నదని ఆయన అన్నారు.

ఉత్తర ప్రదేశ్‌లోని తూర్పు జిల్లాలకు ఎక్కువగా నీటిపారుదల సౌకర్యాలు కలిగించాలని పి. ఎస్. పి సభ్యుడు శ్రీ విశ్రామ్ ప్రసాద్ కోరారు.

శ్రీ అలగేశన్ ప్రసంగం

నీటి పారుదల, విద్యుత్శక్తి శాఖ స్టేట్ మంత్రి శ్రీ అలగేశన్ చర్చలో జోక్యం చేసుకుని ప్రసంగిస్తూ విద్యుత్శక్తి బోర్డులు మన ముందున్న బృహత్పథకాలను అమలుజరపలేక పోతున్నవని తోస్తున్నదన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం, పార్లమెంటు పరిశీలించవలసి వున్నట్టు ఆయన చెప్పారు.

ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున కేంద్రం చేపట్టకపోతే విద్యుత్శక్తి అవకాశాలను వినియోగించుకొనడం కష్టం కాగలదనికూడా అలగేశన్ పరిశీలించారు.

తృతీయ ప్రణాళికలో విద్యుత్శక్తి పథకాలను త్వరితంగా అమలు జరిపేందుకు తొలుత అదనంగా 160 కోట్ల రూపాయలు కేటాయించడాన్ని గురించి సానుభూతితో పరిశీలిస్తూ సాగుతున్నదన్నారు.

నదీ జలాల సమస్య

కృష్ణా, గోదావరి జలాల విషయంలో గుల్జారీ కమిషన్ నివేదిక గురించి అలగేశన్ ప్రస్తావిస్తూ ఈ సమస్య చాలా సంతృప్తికరంగా పరిష్కారమైన దన్నారు.

గుల్జారీకి, ఆయన పరిశ్రమలకు అలగేశన్ ఈ నివేదికను అందజేసినందుకు కృతజ్ఞత తెలుపుతూ ఈ నివేదికను సమూలంగా తిరస్కరించవచ్చు నన్నారు.

దేశంలోని అన్ని నదీలోయల విషయంలోనూ కేంద్ర జల విద్యుత్ సంస్థ యిలాంటి నివేదికలను రూపొందించ దగునని అలగేశన్ తెలిపారు.

గుల్జారీ కమిషన్‌పై అలగేశన్ ప్రసంగవాక్యాలకు ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర సభ్యులు ఆక్షేపణ తెలిపారు.

కేంద్రం బడ్జెట్ ప్రతిపాదనలు

శ్రీ డాంగే విమర్శ

మద్రాసు, మార్చి 27 — భారత కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎ. డాంగే మొన్న ఇక్కడ మాట్లాడుతూ కేంద్ర బడ్జెటు సామాన్య ప్రజానీకంపై నిడుగు పాటువంటిదని వ్యాఖ్యానించారు.

శ్రీ డాంగే మొన్న ఇక్కడొక బహిరంగ సభలో మాట్లాడుతూ రక్షణ శక్తిని పెంపొందించుకొనడానికి, దేశ ఆర్థిక వ్యవస్థనుపటిష్ఠం చేసుకొనడానికి ధనం సేకరించడం అవసరమని కమ్యూనిస్టు పార్టీ అంగీకరిస్తున్నప్పటికీ ప్రభుత్వం అవలంబించిన వైఖరిని తాము అంగీకరించ జాలమని అన్నారు.

బడ్జెట్ క్రాటిక వర్గాలు, మధ్య తరగతి ప్రజలు, కార్మికులు, బీద వర్గాలపై అధిక మొత్తం పన్నుల భారాన్ని విధించినదని ఆయన చెప్పారు.

ప్రజలపై పన్నులు విధించకుండా రక్షణావసరాలకు సొమ్ము సేకరించే రెండు పద్ధతులను కమ్యూనిస్టుపార్టీ సూచించిందని ఆయన అన్నారు.

బ్యాంకుల జాతీయకరణ ఎగుమతి, దిగుమతి వాణిజ్యాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం కమ్యూనిస్టు పార్టీ సూచించిన రెండు విధానాలని, దీనివల్ల ప్రభుత్వానికి సుమారు 350 కోట్ల రూపాయలు ఆదాయం లభించ గలదని ఆయన తెలిపారు.

ప్రజోపయోగకరమైన వర్తకాలను తీసికొనే విషయంలో ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ సహకరిస్తుందని, ప్రజోపయోగకరం కాని తర్కలను వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు పార్టీ, కాంగ్రెసువాదులు ప్రధాని నెహ్రూ ఆలీన విధానాన్ని సమర్థిస్తుండగా కొన్నిరాజకీయ పక్షాలు ఈ ఆలీన విధానాన్ని విడనాడాలని కోరుతున్నాయని ఆయన చెప్పారు.

తన ప్రజాబలంతో భారత దేశం తనను పరిరక్షించుకొనగలదని ఇతర దేశాలు దీనిని రక్షించ నవసరం లేదని ఆయన ప్రకటించారు.

గత సంవత్సరం కాంట్రాక్టుపోద్దు ఆదాయం 110 లక్షల రూపాయలని యుఎన్ వార్త.

వైద్యంలో కొత్త, పాత పద్ధతులు

మేళవించాలని శ్రీ బి. పి. సిన్హా సూచన

న్యూఢిల్లీ, మార్చి 27— వైద్యంలో పాత, కొత్త పద్ధతులను తక్కగా మేళవించాలని భారత ప్రధాన న్యాయమూర్తి శ్రీ బి. పి. సిన్హా డాక్టర్‌లకు, ఆయుర్వేద వైద్యులకు, హకీమ్‌లకు మొన్న ఇక్కడి సూచించారు.

ఆయుర్వేద, యునాని వైద్యసంఘం ద్వితీయ స్నాతకోత్సవసభలో శ్రీ సిన్హా స్నాతకోపన్యాసమిస్తూ, జాతీయ పరిశోధన ద్వారా తయారుచేసిన మందులు విశేష ప్రచారంలో వున్నందువల్ల పూర్వవైద్యవిధానాలను విడనాడాలనుకోవడము సముచితముకాదని. వైద్యవిధానంలో అనేక పరిశోధనలద్వారా తరతరాలుగా సంక్రమించుకున్న అన్నిరకాల పద్ధతులలో కూడిన వైద్య విజ్ఞానాన్ని సమన్వయపరచుకుని అనుసరించడం సముచితమని ఆయన అన్నారు.

ఆయుర్వేదం, యునాని కోర్సులలో 54 మంది విద్యార్థులకు డిగ్రీలు అందజేశారు.

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి గుప్తా మార్చి 24 వ తేదీన న్యూఢిల్లీలో 75,000 గ్రామాల బంగారాన్ని జాతీయరక్షణ నిధికి విరాళంగా ప్రధాని నెహ్రూకు సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్‌లో అదనపు రైలు మార్గాల నిర్మాణం

రాష్ట్రప్రభుత్వం విజ్ఞప్తికి కేంద్రం తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 27—

రాష్ట్రంలో అదనపు రైలు మార్గాలను మంజూరు చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోర్కెను కేంద్రం తిరస్కరించింది.

నిన్న లోకసభలో శ్రీ పి వెంకటసుబ్బయ్య అడిగిన ప్రశ్నకు రైల్వేల ఉపమంత్రి శ్రీ రామస్వామి సమాధానం చెబుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోర్కెను పరిశీలించిన మీదట, రాష్ట్రం సూచించిన ఏ కొత్త రైలు మార్గాన్ని మూడవ ప్రణాళికలో చేర్చడం సాధ్యం కాదని తెలియజేయబడిందని చెప్పారు.

కర్నూలుకు "సీజన్" టిక్కెట్లు జారీచేయాలని కోరుతూ మద్రాసు ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను రైల్వేబోర్డు తిరస్కరించినట్టు శ్రీ రామస్వామి నిన్న లోకసభలో రుజువు పరచారు.

శ్రీ రామస్వామి రైల్వే బోర్డు నిర్ణయానికి కారణాలు తెలియజేస్తూ కొండ ప్రాంతాలలోని కొన్ని స్టేషన్‌లకు మాత్రమే ఈ కన్సెషన్ టిక్కెట్లు జారీ చేయబడతాయని చెప్పారు.

బొంబాయి - హౌరామధ్య జనతా ఎక్స్‌ప్రెస్

అద్యతనభావిలో నాగపూర్ మీదుగా బొంబాయి-హౌరాల మధ్య జనతా ఎక్స్‌ప్రెస్ ప్రవేశపెట్టడం సాధ్యం కాదని రైల్వేల ఉపమంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ నిన్న లోకసభలో ప్రకటించారు

ఈ మార్గం దండనపు రైలు ప్రవేశపెట్టడానికి పరిస్థితులు అనుకూలించినపుడు ఈ విషయం పరిశీలించబడగలదని ఆయన చెప్పారు.

తపాలా రేట్ల మినహాయింపు

చైనాలోని భారతీయ యుద్ధ ఖైదీలకు 'ఆహార పదార్థాల పార్సిల్స్'ను పంపడానికై వారి బంధువులకు తపాలా రేట్లలో పూర్తి మినహాయింపు సౌకర్యం కలిగించే సమస్య పరిశీలనలో వున్నట్టు నౌకా వాణిజ్య శాఖా మంత్రి శ్రీ రాజబహదూర్ లోకసభలో తెలియజేశారు.

ప్రస్తుతంలో యుద్ధ ఖైదీల బంధువులకు ఈ సౌకర్యం కలుగచేయబడలేదు.

దేశంలో 50 వేల కంటే ఎక్కువ జనాభా కల పట్టణాలు అన్నింటిలోను 1963-64 నాటికి సహకార మార్కెటింగ్ సొసైటీల ఏర్పాటు పథకాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం సంకల్పించినట్టు కేంద్ర సహకార శాఖ ఉపమంత్రి ఈ నెల 24 వ తేదీన మంగళూరులో వెల్లడించారు.

పంటల ధరలు

క్రమబద్ధంచేయడానికి సంఘం ఏర్పాటు విషయమై కేంద్రప్రభుత్వం పరిశీలన

లోకసభలో వ్యవసాయ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 27—

వ్యవసాయోత్పత్తుల ధరలను క్రమబద్ధం చేయడానికి, పెద్ద, చిల్లర వాణిజ్యాల సరళిని పరిశీలించడానికి సంఘాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన సత్వర పరిశీలనలో వున్నట్టు కేంద్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ రామసుభగ్ సింగ్ నిన్న లోకసభలో తెలియజేశారు.

శ్రీ మహేశ్వర్ నాయక్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, 1959 నవంబర్ నుంచి ఈ విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు అంగీకరించారు.

ఈ ప్రతిపాదన తాత్కాలికంగా ఉపసంహరింప బడిందని అయితే ఇటీవల ప్లానింగ్ కమిషన్‌లోని వ్యవసాయ శాఖకు చెందిన సంఘం, వ్యవసాయోత్పత్తులకు ధరలు నిర్ణయించడానికి సలహా సంఘం ఏర్పాటు చేయాలని సూచించిందని, ఈ సమస్యపై ఇంకా ఏ నిర్ణయం తీసుకొనబడలేదని ఆయన వివరించారు.

వాణిజ్యపు పంటలు, ముఖ్యంగా జనుము ప్రతి విషయంలో వాటి ధరలు, ఉత్పత్తి అయిన వస్తువుల ధరలతో ముడివడి వుండేటట్టు చూడడానికై వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖతో తన మంత్రిత్వశాఖ సంప్రతింపులు జరుపుతున్నదని శ్రీ డి.సి. శర్మకు డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్ తెలియజేశారు.

ఈ విషయంలో ఏవయినా చిక్కులున్నట్టయితే, వాటిని తొలగించి వాటి ధరల విషయంలో కొంత సామ్యం ఏర్పడేటట్టు చేయడం మన లక్ష్యమని ఆయన చెప్పారు.

ప్రొఫెసర్ రంగా అడిగిన మరొక అనుబంధ ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ, రైతులకు అనుగుణంగా వ్యవసాయ విధానం పునర్వ్యవస్థీకరించ బడగలదని శ్రీ ఎస్. కె పాటిల్ గతవారంలో లోకసభలో చేసిన ప్రకటనను పూర్తిగా అమలు జరపడంలో తన మంత్రిత్వ శాఖ విజయం సాధించగలదన్న విశ్వాసాన్ని ప్రకటించారు.

బియ్యం ధరలు

దేశంలో ప్రస్తుతం వున్న బియ్యం ధరల దృష్ట్యా బియ్యానికి కనీస ధర నిర్ణయించవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావించిందని ఉప మంత్రి శ్రీ ఎ. ఎ. థామస్ నిన్న లోకసభలో శ్రీ యస్. నీకర్మ అడిగిన ప్రశ్నకు వ్రాత మూలకంగా సమాధాన మిచ్చారు.

ప్రభుత్వంవివిధ రాష్ట్రాలలో ప్రొక్యూర్‌మెంట్ ధరలకు బియ్యం సేకరిస్తున్నదని ఆ రాష్ట్రాలలో బియ్యం ధరలకు ఇది కోద్దుదుకుందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం ప్రభుత్వంచే బియ్యం సేకరణ అమలులోలేని రాష్ట్రాలలో, 1958-59లో నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగిందని ఆయన అన్నారు.

వివిధ రకాల బియ్యానికి ప్రొక్యూర్‌మెంట్ ధరలు ప్రస్తుతం క్వింటాల్‌కు 34 83 రూపాయలనుంచి 75.69 రూపాయల వరకు వున్నవని ఆయన తెలిపారు.

తూర్పు ప్రాంతమైన బీహార్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, అస్సాంలలో ఈ ధరలు క్వింటాల్‌కు 42.87 రూపాయలనుంచి 68.04 రూపాయలవరకు వున్నవనిఆయన చెప్పారు.

ఒరిస్సాలో గతమూడు సంవత్సరాల కంటె ఉత్పత్తి తక్కువగా వున్నట్టు ప్రస్తుత సూచనలు తెలియజేస్తున్నవన్ని ఆయన తెలిపారు.

ప్రస్తుత సంవత్సరంలో కేంద్రం నిల్వల నుంచి అవసరమైనంతమేరకు పశ్చిమ బెంగాల్‌కు బియ్యం, గోధుమ సప్లయి చేయడానికి హామీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు.

బంగారం కంట్రోలు చర్యలు

ప్రజలు వ్యతిరేకించాలని రాజాజీ విజ్ఞప్తి

నాగపట్నం, మార్చి 27-భారత సరిహద్దులలో చైనీయుల ప్రమాదం తొలగించడానికై పశ్చిమ రాష్ట్రాల కూటంలో చేరవలసిన అవసరతను స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి పునరుద్ఘాటించారు.

రాజాజీ 21 వ తేదీన తంజావూరు జిల్లా స్వతంత్ర పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, పశ్చిమ రాష్ట్రాలతో కలవకుండా చేసి, ఇండియాను బలం తగ్గించవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావించిందని ఉప మంత్రి శ్రీ ఎ. ఎ. థామస్ నిన్న లోకసభలో శ్రీ యస్. నీకర్మ అడిగిన ప్రశ్నకు వ్రాత మూలకంగా సమాధాన మిచ్చారు.

ప్రభుత్వంవివిధ రాష్ట్రాలలో ప్రొక్యూర్‌మెంట్ ధరలకు బియ్యం సేకరిస్తున్నదని ఆ రాష్ట్రాలలో బియ్యం ధరలకు ఇది కోద్దుదుకుందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం ప్రభుత్వంచే బియ్యం సేకరణ అమలులోలేని రాష్ట్రాలలో, 1958-59లో నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగిందని ఆయన అన్నారు.

వివిధ రకాల బియ్యానికి ప్రొక్యూర్‌మెంట్ ధరలు ప్రస్తుతం క్వింటాల్‌కు 34 83 రూపాయలనుంచి 75.69 రూపాయల వరకు వున్నవని ఆయన తెలిపారు.

తూర్పు ప్రాంతమైన బీహార్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, అస్సాంలలో ఈ ధరలు క్వింటాల్‌కు 42.87 రూపాయలనుంచి 68.04 రూపాయలవరకు వున్నవనిఆయన చెప్పారు.

ఒరిస్సాలో గతమూడు సంవత్సరాల కంటె ఉత్పత్తి తక్కువగా వున్నట్టు ప్రస్తుత సూచనలు తెలియజేస్తున్నవన్ని ఆయన తెలిపారు.

ఏప్రిల్ 22 న తిరిగి రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 27 — రాజ్యసభ వచ్చే సమావేశం ఏప్రిల్ 22 వ తేదీన ప్రారంభమౌతుంది. ఈసారి సమావేశాలు రెండువారాలపాటు జరుగుతాయి.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం లోకసభ, రాజ్యసభలు మే మూడవతేదీన వాయిదా పడగలవని భావిస్తున్నారు.

ఉత్తర ప్రాంతీయ ప్రింటింగ్ స్కూల్‌కు చెకోస్లవేకియా రాయబారి ఒక ముద్రణ యంత్రాన్ని బహూకరించాడని అలహాబాద్ వార్త.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే గ్యారంటీ యివ్వబడిన డిబెంచర్లు

ది ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ సెంట్రల్ ల్యాండ్ మార్ట్‌గేజ్ బ్యాంక్ లిమిటెడ్,

పో బా నెం 257, హైదరాబాద్, ఏ. పి.

టెలిగ్రామ్స్: ''ANMOR BANK'' టెలిఫోన్: 34988

అధ్యక్షుడు శ్రీ కాను వెంగళరెడ్డి, ఎం. పి.

చెల్లించిన మూల ధనం మరియు నిధులు: రు. 150.79 లక్షలు

XIX క్రమంలో డిబెంచర్లు

సెట్టు	వడ్డీ రేటు	గడువు	మొత్తం	జారీచేయు ధర
1 వ సెట్టు	4 50%	8 సం॥	రు. 80 లక్షలు	99
2 వ సెట్టు	4 75%	15 సం॥	రు 120 లక్షలు	99

ఇందాల లిస్టు 31-3-63 నుంచి తెరవబడి, 30-3-63 తేదీగాని నీకిల మొత్తంచేరవెయడల ఈ లోపల న